




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటుగా ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | సోమవారం 7, జులై 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-


## పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు.
- పారదర్శకంగా రాజకీయాలకతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు.
- మధిర ట్యాంక్ బండ్ సరస్సు వద్దచేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన.
- మధిర మండలంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం., పాల్గొన్న జిల్లా కలెక్టర్



**అక్షర విజేత మధిర:**

పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని, ప్రతి పేదవాడి సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర మండల కేంద్రంలో పర్యటించి మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పి.వి.ఆర్. ఫంక్షన్ హాల్ లో మధిర, ఎర్రుపాలెం,బోనకల్ మండలాలకు

## యువతే రాజకీయ భవిత!

**దేశాన్ని నడిపించే శక్తి యువతే కానీ పాలనలో మాత్రం కనిపించరెందుకు?**

భారతదేశ జనాభాలో సుమారుగా 60 శాతం మంది యువతే, వాళ్లు ఈ ప్రపంచానికి తమ శక్తిని చాటుతున్నారు. ఐటీ రంగం, స్టార్టప్‌లు, పరిశోధన, అంతరిక్ష విజ్ఞానం, ఆర్మీ వంటి రంగాల్లో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. కానీ ఇదే యువత రాజకీయాల్లో మాత్రం తీవ్రంగా వెనుకబడిపోతున్నారు ఇది కేవలం వ్యక్తిగత వెనుకడుగు కాదు, ప్రజాస్వామ్య పరంగా అత్యంత ఆందోళన కలిగించే పరిస్థితి.వాళ్లు ఓటు వేస్తున్నారు, సోషల్ మీడియాలో రాజకీయం గురించి చురుగ్గా చర్చిస్తున్నారు. గ్రామాలలో రచ్చబండల దగ్గర రాజకీయల గురించి రాజకీయ నాయకుల గురించి చర్చలు వాదనలు జరుపుతారు కానీ పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టే యువత మాత్రం చాలా తక్కువగా ఉన్నారు.ఇలా ఎందుకు జరుగుతోంది? దీని వెనుక ఉన్న కారణాలేంటి




## మానవ సంబంధాలు మంట కలిసిపోతున్నాయి



- చిన్నారులకు మహిళలకు ఎవరికి ఎక్కడ ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితులు రాష్ట్రంలో దాపురిస్తున్నాయి
- స్వంత ఇంట్లోనే రక్తసంబంధీకులే పసి మొగ్గలను నలిమేస్తున్న వైనం
- ఎవరిని నమ్మాలి ఎవరిని నమ్మకూడదు తెలియని పసిప్రాయంలో హత్యకు గురవడం కోరుట్లలో తీవ్ర చర్చనీయాంశమైంది
- ఐదేళ్ల పసి మొగ్గను దారుణంగా కత్తితో హతమార్చిన నరహంతకురాలు పిన్ని మమతగా అనుమానిస్తున్న స్థానికులు
- పోలీసులు శభాష్ పోలీస్ అనేలా తెల్లవారే వరకు సంఘటన స్థలం లోనే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పీ రాములు పోలీస్ సిబ్బంది

**అక్షరవిజేత,కోరుట్ల ప్రతినిధి :**

మంచి చెడు తెలియని అమాయకపు వయస్సు ఆ చిన్నారిది. అమ్మ తర్వాత అమ్మ చిన్నమ్మ ఏది చెప్పినా నా బాగోగు కోసమే అని పూర్తిగా విశ్వసించడమే ఆమె దారుణ హత్యకు కారణమయ్యింది. అలనాడు ఓ కవి చెప్పినట్లు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అన్న పాటకు పూర్తి సరిపోయేలా కోరుట్లలో జరిగిన భయంకరమైన ఐదేళ్ల చిన్నారి హితిక్ష హత్య రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపింది. ఆ చిన్నారి అభం శుభమ్ తెలియనిది%ొ% అదిగో పులి అంటే ఉలిక్కిపడి బెంబేలెత్తే పసి వయసు%ొ% ముక్కు పచ్చలారని ముద్దులొలికే అమ్మానాన్నల గారాలపట్టి తెలంగాణ పండుగలలో పీర్ల పండగ పెద్దపులుల వేషధారణకు చిన్నారులు భయభ్రాంతులకు గురవుతూ ఒక రకమైన ఆనందం ఒక రకమైన బాధకు లోనవుతారు.కానీ ఆ పెద్దపులుల విన్యాసాలు చిన్నారి పాలిట యమపాశం అయింది.వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఐదు ఏళ్ల చిన్నారి ఆకుల హితీక్ష అనుమానాస్పద మృతి పలువురి హృదయాల్ని కలిచి వేసింది. హితీక్ష అమ్మ నాన్నలకు రెండవ సంతానం.తండ్రి రాము ఉపాధి రీత్యా విదేశం లో ఉంటున్నాడు. తల్లి నవీన గృహిణి. పీర్ల పండగ నేపథ్యం లో పెద్దపులుల వేశధారణతో వాడ వాడ లో చిన్నారులను భయభ్రాంతులకు గురిచేసే సందడి ఆ కోలహాలమే చిన్నారిపై దృష్టి


వెల గట్టలేని వైభోగం...తిరుగులేని నమ్మకం

## ఏకాధి సిల్వర్ జ్యువెలరీ

ఏకాధి సిల్వర్ జ్యువెలరీ షోరూమ్‌ని ప్రారంభించిన ప్రముఖ నటి యాంకర్ అనసూయ భరద్వాజ్




## బీహార్‌లో ఓట్ల జాబితా సవరణ.. సుప్రీంను ఆశ్రయించిన టీఎంసీ



# పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇందిరమ్మ ఇండ్లు

చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల సాకారం కావాలంటే ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని నమ్మి మనకు అవకాశం అందించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పేదవాడి ఇంటి కోసం ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం తొలి విడతలో 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ చేసి నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. గతంలో చేసిన పాదయాత్రలో ప్రజల బాధను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో సొంత ఇంట్లో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని




అన్నారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం నెరవేరుస్తుందని అన్నారు. 93 లక్షల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వృద్ధులు, దివ్యాంగులకు ఫించన్, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, నిరుపేదల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకునేందుకు యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిమితితో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నామని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలను ప్రభుత్వం



అమలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత తొమ్మిది రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. మధిర ప్రాంత ప్రజలకు గౌరవాన్ని తీసుకుని వచ్చే విధంగా పనిచేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని అన్నారు. సొంతింటి నిర్మాణం చేసుకోవడం చాలా పవిత్రమైన కార్యక్రమమని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయల సహాయాన్ని సద్వినియోగం చేస్తూ మంచి ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకుఉపయోగపడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేస్తే గృహ ప్రవేశానికి కూడా తాను హాజరవుతానని డిప్యూటీ సీఎం తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన 1544 మంది నిరుపేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను నేడు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వం నుంచి దశల వారీగా 5 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా సమీప రీచ్ ల వద్ద నుండి అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలైన అర్హులకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రస్తుతం ఎవరికైనా రాని పక్షంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే రోజులలో మంజూరు అవుతాయని అన్నారు.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ

పేదలకు ఇండ్లు, రేషన్ కార్డ్ వంటి సంక్షేమ పథకాలు అందాలని ఇందిరమ్మ ప్రభుత్వం తెచ్చు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ప్రాధాన్యత అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని కూడా డిప్యూటీ సీఎం హయాంలో అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా కార్యక్రమంలో స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

మధిర ట్యాంక్ బండ్ వద్ద పర్యాటక సౌకర్యాల కల్పనకు శంకుస్థాపన

అంతకుముందు మధిర ట్యాంక్ బండ్ వద్ద సుమారు 6 కోట్ల 45 లక్షలతో చేపట్టిన పర్యాటక సౌకర్యాల కల్పన పనులు మూడు కాటేజీ లు, బ్యాంకెట్ హాల్, రెస్టారెంట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్కింగ్ ఏరియా వంటి అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధికారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## బీహార్‌లో ఓట్ల జాబితా సవరణ.. సుప్రీంను ఆశ్రయించిన టీఎంసీ

**అక్షర విజేత, హైదరాబాద్:**

బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై రోజురోజుకు వివాదం రాజుకుంటుంది. ఇప్పటికే పలు రాజకీయ పార్టీలు ఈసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఏడీఆర్ సుప్రీం కోర్టులో ఈసీని నిర్ణయాన్ని సవాల్ చేసింది . తాజాగా టీఎంసీ కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను ఆ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. జూన్ 24న ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని ఆమె పిటిషన్‌లో అభ్యర్థించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దాఖలు రిట్ పిటిషన్ దాఖలు చేరసినట్లు పేర్కొన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సవరణ జరుగుతోందని.. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 325, 328, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950 ఎన్నికల నమోదు నియమాలు, 1960లోని నిబంధనలను ఉల్లంఘించినట్లేనన్నారు. ఈ ఉత్తర్వులను రద్దు చేయకపోతే దేశంలో పెద్ద సంఖ్యలో అర్హులైన ఓటర్లు తమ ఓటుహక్కును కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిహార్‌తో పాటు బెంగాల్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేయడాన్ని నిలిపివేయాలని భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని మహువా సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తొలిసారిగా ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్నా.. గతంలో అనేకసార్లు ఓటు వేసిన ఓటర్లంతా తమ అర్హతను నిరూపించుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంటుందని.. ఇది ఆర్టికల్ 326కి విరుద్ధమని పేర్కొన్నారు. ఆమె తరఫున న్యాయవాది నేహా రతి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాల్ చేస్తూ ఏడీఆర్ సైతం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది.

## నారాయణ పురం గ్రామంలో చిన్నారుల వినూత్న నిరసన



**అక్షరవిజేత,కేసముద్రం :**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో చిన్నారుల వినూత్న నిరసనకు దిగారు. మా గ్రామానికి పట్టాలివ్వాలని రిలే నిరాహార దీక్షలో కూర్చున్న చిన్నారులు. ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతుల భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నారాయణపురం గ్రామంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం నాటికి ఆరు రోజులకు చేరింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఫలితం మాత్రం శూన్యంగా ఉందని, పాలకులు రైతులకు పట్టాలు ఇస్తామని హామీలు ఇవ్వడం తప్ప పనిలో మాత్రం ఫలితం లేకపోయిందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు లేక మా గ్రామంలోని రైతులకు, రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందడం లేదని, తక్షణమే పాలకులు స్పందించి, రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వీడి మా గ్రామ రైతులకు ఎంజాయ్మెంట్ సర్వే ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో చిన్నారులతో పాటు మాజీ ఎంపిటిసి ధరావత్ రవి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ఉపేందర్, యాదగిరి,రమేష్, లక్పతి, మల్లయ్య, రవి, దేవేందర్, హరిలాల్, అనిల్, అనిత, రాణి, స్వప్న, పద్మ, తదితరులు కూర్చున్నారు.

## మానవ సంబంధాలు మంట కలిసిపోతున్నాయి

సాధించకుండా చేసి అమ్మ నాన్నల చిన్నారి హితీక్ష గారాల బంగారు పట్టిని బలవ్వడానికి ఒక కారణం అయ్యింది. కుటుంబంలో జరిగే గొడవల కారణంగా కక్షలు మనసులో పెట్టుకుని చేసిందో కానీ రక్తసంబంధం ఆ పసికందు పాలిట శాపమైంది. మనుషుల మన్న ఆలోచన కోల్పోయి పశువుల కంటే హీనంగా విచక్షణ రహితంగా గొంతు కోసి హత్యకు గురి అయిన సంఘటన సంచలనం రేకెత్తించింది. పాప కనిపించడం లేదు .. ఆచూకీ తెలపండి అంటూ బోరున విలపిస్తూ తల్లడిల్లిన తల్లిశనివారం సాయంత్రం సమయం లో తమ పాప హితిక్ష గంట నుండి కనిపించడం లేదు ఆచూకీ తెలిస్తే చెప్పండి అంటూ సోషల్ మీడియాలో మెసేజ్ చక్కర్లు కొట్టగానే కుటుంబ సభ్యులు స్థానికులు బంధువులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు ఏమి జరిగి ఉంటుందని రోధిస్తుండగానే ఆ తరువాత కొంత సమయం తర్వాతనే ఆ చిన్నారి చనిపోయిందంటు రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహం ఫొటోలు రావడం ఒక్కసారిగా కోరుట్ల పట్టణం ఉలిక్కిపడేలా చేసింది. ఆ పాప తమ ఇంటి దగ్గర లో ఉన్న బాత్రూమ్ లో మెడ భాగం తెగిపోయి రక్తపు మడుగులో పడి ఉండటం ప్రతి ఒక్కరిని కలిచివేసింది.

**చిన్నారి హత్యకు గల బలమైన కారణాలేంటి లోతుగా విచారణ చేస్తున్న పోలీసులు:**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, కోరుట్ల మెటపల్లి సి ఐ లు సురేష్ బాబు, అనిల్ కుమార్ లు కోరుట్ల కథలపూర్ మేడిపల్లి మెట్ పల్లి ఎస్ ఐ లు చిరంజీవి, నవీన్, శ్యామ్ రాజ్, కిరణ్ కుమార్ విచారణ ఒక ఛాలెంజింగ్ గా తీసుకున్నారు. ఈ అమానుష అమానవీయ ఘటన పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది. పాప తల్లిదండ్రుల బంధువుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజ్ లో పిన్ని మమత ఇంట్లో నుండి ప్లాస్టిక్ కవర్ లో రక్తపు మరకలున్న వాటిని బయటకు తీసుకెళ్లడం స్థానికులు పోలీసులు చూసినట్లు తెలుస్తుంది. చిన్నారి హితీక్ష మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం మధ్యాహ్నం తండ్రి రామ్, తాత దుబాయ్ నుండి హుటాహుటిన స్వగృహానికి చేరుకోగా కుటుంబ సభ్యులు బంధువులు బోరున విలపించారు. మరికొన్ని రోజుల్లో తండ్రి దగ్గరికి దుబాయ్ వెళ్లి తండ్రితో ఆనందంగా గడప వలసిన చిన్నారిని పాశవికంగా హత్యచేసిన మానవ మృగం పిన్ని మమత నేనని ఎవరికి అనుమానం రాకుండా బంధువులతో పాటు ఆమె ఏడవడం ఆమె ముఖంలోని కదలికలు, హావాభావాలను పోలీసులు అనుమానం వ్యక్తం చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు ఆమెను ప్రశ్నలు అడిగినప్పటికీ పొంతన లేని జవాబులు చెప్పడం ద్వారా పోలీసులకు అనుమానాలు వ్యక్తమవుగా ఇరువురు తోడికోడల్ల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నప్పటికీ చిన్నారిని గొంతు లోపలి వరకు దారుణంగా కోసి హత్య చేయడానికి గల పూర్తి బలమైన కారణాలు ఏంటి పోస్టుమార్టం రిపోర్టులో ఏముంది ? పిన్ని మమత చంపిందా ఇంకా ఎవరితోనైనా ఈ దారుణానికి ఒడిగట్టిందా అసలేం జరిగింది అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. హితీక్ష హత్య కేసులో 40 మందిని విచారించిన పోలీసులు పిన్ని మమత హత్య చేసినట్లుగా అదుపులోకి తీసుకొని స్థానికులు పోలీసులు అనుమానించగా స్థానికులను విచారించి సిసి ఫుటేజ్ ఆధారంగా హత్యకు గల బలమైన కారణాలను పోలీసులు వెతుకుతున్నారు. పిన్ని మమత మర్డర్ ఎలా చేయాలి అని యూట్యూబ్ లో చూసినట్లు అనుమానం వ్యక్తం అవుతుంది. హత్యకు గల పూర్తి వివరాలను రేపు అధికారికంగా వెల్లడిస్తామని సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి పేర్కొన్నారు. ఇలాంటి అమానుష ఘటనలు హత్యలు పట్టణంలో తరుచూ జరుగుతుండటం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఒకప్పుడు బలమైన కారణాలు ఉంటే మగవారు ఒకరిపై మరొకరు దుర్భాషలాడుకోవడం దాడులు చేసుకోవడం



జరిగేది కానీ నేడు ఆడ మగ తేడా లేకుండా మగవారిని మించి ఆడవారు హత్యలకు పాల్పడడం హత్యలు ఎలా చేయాలి అనే అంశాలను యూట్యూబ్ లో చూసి నేర్చుకోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. మనుషుల మధ్య ప్రేమ అనురాగాలు కరువై ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి చూసి శత్రువులను పెంచుకోవడం అలవాటు చేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలకు మూలం అందరూ మనవారే అనుకుని తల్లితండ్రుల అతి నమ్మకం పిల్లలకు మంచి చెడు తెలియజెప్పకపోవడం అమ్మమ్మ, నానమ్మ, తాతయ్య పెద్దలు చెప్పిన మంచి మాటలు పెడచెవిన పెట్టడంతో పాటు సినిమాలు టీవీ సీరియల్స్ ప్రభావం ఎంతగానో ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## యువతే రాజకీయ భవిత!

**యువత రాజకీయాల పట్ల విముఖత ఎందుకు చూపుతుంది ?**

రాజకీయాలపై అపహాస్యం, అసహ్యం: "రాజకీయాలు మురికి కూపం", "చీకటి ప్రపంచం" అనే భావనలు యువతను వెనక్కి లాగుతున్నాయి.

**వారసత్వ రాజకీయాలు -కొత్తవారికి అవకాశాలే లేవు:**

చాలా పార్టీల్లో కుటుంబ వారసత్వాలే ఆధిపత్యం చూపుతున్నాయి. సామాన్య యువతకు దీటుకాశ్ధలు లేకుండా పోయాయి

**కులం, మతం, డబ్బుతో నడిచే ఎన్నికల పోటీలు :**

నైపుణ్యం, నీతికి స్థానమే లేకుండా డబ్బు, కులతత్వమే నిర్ణాయకంగా మారిన రాజకీయ సమీకరణలు యువతలో భరోసా తగ్గిస్తున్నాయి.

**విచ్చలవిడిగా ఓటు విక్రయాలు:**

ఎన్నికల సమయంలో లిక్కర్, నగదు వంటి ప్రలోభాలకు ఓటర్లు లొంగిపోవడం, నిజాయితీ గల యువతకు నిరాశ కలిగిస్తోంది.

**విద్యావ్యవస్థలో పౌరచైతన్యం లోపించడం:**

పాఠశాల స్థాయిలోనే రాజకీయ అవగాహన, చట్టాలపై పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉంది.

**సోషల్ మీడియా యాక్టివిజం -కీబోర్డ్ పోరాటం మాత్రమే :**

ప్రత్యక్ష రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకపోయినా, సోషల్ మీడియాలో ప్రశ్నించడానికి, ప్రచారానికి యువత పరిమితమవుతోంది.

**కానీ యువత రాజకీయాలకు దూరంగా ఉండడం ప్రమాదకరం ఎందుకంటే?**

రేపటి భవిష్యత్తు అంతా యువతదే అలాంటి యువతకు ఎం కావలి వారి అభివృద్ధికి దిశా నిర్దేశం చేయాలంటే చదువుకున్న విచక్షణ విలువలతో కూడిన యువత తప్పకుండా రాజకీయాలలోకి రావాలి రాజ్యాధికారంలో వుండాలి ఉపాధి, వ్యవసాయం, విద్య, టెక్నాలజీ వంటి అంశాలు యువతకు నిత్య సంబంధితమైనవి. పాత తరం నాయకత్వం వేగం లేక, ప్రజల సమస్యల పట్ల అవగాహన లేక అభివృద్ధి దూరమవుతుంది ప్రజలతో ప్రత్యక్ష సంబంధం, పారదర్శకత, టెక్నాలజీ వాడకాన్ని యువత బాగా నేర్చుకుంది. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే తత్వం, యువతలో సహజంగా ఉంది. నూతన పాలనా శైలి – ప్రజలకు చేరువైన, డిజిటల్ ఆధారిత పాలన అవసరం ఉంది. ఇది యువత చేతిలో సాధ్యమవుతుంది.

**రాజకీయాల్లోకి రావడం యువతకు ఓ ఎంపిక కాదు – బాధ్యత!**

రాజకీయాల్లో పాల్గొనడం యువత బాధ్యతగా భావించాలి. దేశ భవిష్యత్తు గురించి యువత ఆలోచించాలి అంటే – రాజకీయాలలో గళ మెత్తాలి. శాసనసభలు, లోక్‌సభల్లో యువత శాతం చాలా తక్కువగా ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. నిజానికి నేటి యువతే రేపటి నాయకులు. వాళ్లు మౌనంగా ఉంటే ఈ దేశ పాలనా విధానం మారదు.

**యువతకు మార్గదర్శనం– ఎలా ముందుకు వెళ్లాలిబి ?**

ఓటును చక్కగా వినియోగించాలి – డబ్బు, కులం ఆధారంగా కాదు, అభ్యర్థి పనితీరు, నైతికత ఆధారంగా ఓటు వేయాలి
గ్రామస్థాయిలో పాలనలో చురుకుగా పాల్గొనాలి సర్పంచ్ స్థాయి నుంచే ప్రయాణం మొదలుపెట్టాలి
విద్యార్థి సంఘాలు, యువజన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలి
విమర్శకులు కాకుండా – పరిష్కారాలు చెప్పే నాయకులుగా ఎదగాలి
ప్రలోభాలకు లొంగని ధైర్యం కలిగిన యువత కావాలి
నైతిక విలువలు, ప్రజల పట్ల ప్రేమ కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి

**భారత రాజకీయం – యువత చేతిలో భద్రమయ్యే మార్గం**

అవినీతి, పాతకాలపు పాలనా పద్ధతుల నుం డి విముక్తి కావాలంటే –యువత ముం దుకు రావాల్సిందే. నేడు మన దేశం సాంకేతి కం గా ముందడుగు వేస్తున్నా, పాలనా రంగం లో మాత్రం పాత పద్ధతులు కొనసాగుతూనే ఉన్నాయి. దీన్ని మార్చే శక్తి యువతలో ఉంది.

**ప్రశ్నించే యువత కావాలి**

పోరాడే యువత కావాలి
పాలించే యువత కావాలిలి
పౌరులుగా మాత్రమే కాక, నాయకులుగా ఎదగాలి. మార్పు కోసం ఎదురు చూసే స్థితి కాదు మార్పును నడిపించే బాధ్యత తీసుకునే సమయం ఇది.
దేశాన్ని ప్రేమించడం అంటే దేశం పట్ల గౌరవం చూపడం మాత్రమే కాదు. దాని పాలనా తత్వాన్ని పునరావిష్కరించడం కూడా. దేశం మనదే అంటే దానిని నడిపించేదీ కూడా మనమే కావాలి. నూతన భారత నిర్మాణానికి యువతే కీలకం.

**జి. అజయ్ కుమార్**
**సమాజిక విశ్లేషకులు**

# ఓకే విధానం, ఓకే చట్టం ఓకే ప్రధాని అనే ఆలోచన శ్యాంప్రసాద్ ముఖర్జి సిద్ధాంతం

**రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మెక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ఆలోచనలు నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్నారు, భారతదేశంలో ఓకే విధానం, ఓకే చట్టం ఓకే ప్రధాని ఉండాలని అనే ఆలోచన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జిది అని అయినా సిద్ధాంతం వల్ల నేడు భారతదేశం నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని రాష్ట్రాలలో బలంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, ఉపాధ్యక్షులు నారిమల్ల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు బూత రాజు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు వల్లముల బాల్ రెడ్డి, నాయిని పాండు రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, గుడాల వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నివాళులర్పించిన బోయిన్‌పల్లి ప్రజాప్రతినిధులు



**అక్షర విజేత , హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీస్ వద్ద, లాస్ట్ బస్ స్టాప్ ప్రాంతంలో మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయానికి మార్గదర్శకులు, ఆయన నిరంకుశంగా రాజకీయం చేయడం కాక, సమాన హక్కుల కోసం పోరాడిన మహానేత, యువత ఆయన ఆచరణను పాఠంగా తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, హరినాథ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మొహరం సందర్భంగా జల్సా కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్‌లో జల్సా యాదే ఉసేనీ మొహరం సందర్భంగా ముస్లిం సోదరులు అభినవంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. 200 లీటర్ల పాలతో ప్రత్యేకంగా తయారు చేసిన జ్యూస్‌ను, 500 మంది పిల్లలకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, స్వయంగా ప్రజలకు జ్యూస్ అందజేశారు. ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొని సామాజిక ఐక్యతను చాటారు. పౌర సమాజం మధ్య సౌభ్రాతృభావాన్ని పెంపొందించే ఈ విధమైన కార్యక్రమాలు ప్రశంసనీయం అని ప్రజలు అభిప్రాయపడ్డారు. అనంతరం మార్కోజ్ ఆహే సున్నాథ్ బర్కతే రజా భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, అల్లాపూర్ గౌస్ బాయ్, మక్కల నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రటరీ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చబొల్లారంలో హిందూ స్మశాన వాటికలో అక్రమ డంపింగ్ ఆపాలి : ఈటల





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

10 సంవత్సరాల నుండి ప్రజలు అంత్యక్రియల కోసం ఉపయోగిస్తున్న 15 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌గా మార్చే ప్రయత్నం చేయడం హిందూ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యగా ఎంపీ తీవ్రంగా ఖండించారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని మచ్చబొల్లారం హిందూ స్మశాన వాటికలో అక్రమ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానికులు నిర్వహించిన శాంతియుత ధర్నాలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, హిందూ సమాజ విశ్వాసాలకు వ్యతిరేకంగా జరిగే ఈ చర్యను తట్టుకోలేం, ప్రజల హక్కులను రక్షించేందుకు నేను ముందుండి పోరాడతాను, ఈ అక్రమ డంపింగ్‌ను తక్షణం నిలిపేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా పుణ్యస్థలమైన స్మశాన వాటికలో డంపింగ్ చేయడం అన్యాయమని, హిందూ సంప్రదాయాలను తుంగలో తొక్కే ఈ చర్యను తక్షణం రద్దు చేయకపోతే, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరించారు. ఈ ధర్నాలో

జిల్లా కన్వీనర్ డా. ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వెలుగపుని సరిత రావు, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాపు జగ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం::**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శ్రేణులతో కలిసి పాల్గొన్నారు

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ

బాబూ జగ్జీవన్ రామ్ జయంతి భారతదేశ చరిత్రలో ఒక మనోహరమైన వ్యక్తి అని ఏప్రిల్ 5, 1908న బీహార్‌లోని చాంద్వాలో జన్మించిన ఆయన, ఒక యజమానిలా సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ మీ సాధారణ రాజకీయ నాయకుడు కాదు – ఆయన అణగారిన మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం నిలబడిన సూపర్ హీరో. ఆయన పార్లమెంటు సభ్యుడు మరియు భారత ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు, కానీ ఆయన నిజమైన సూపర్ పవర్ సామాజిక న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్ సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి



సంతోష్, జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొట్టేముక్కల నాగేశ్వరరావు, నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు బోయిన వేణు, జాకీర్ హుస్సేన్, రమణ, భూక్యా సురేష్ నాయక్, వీరయ్య గౌడ్, కె నారాయణ, శ్రీనివాస్, రమణ, ఫరీద్ ఖాద్రి, యూసఫ్, బిక్కసాని స్వరూప, చల్లా ప్రతిభారెడ్డి, గుంటి భవాని, రమాదేవి, నీలవేణి, సుకన్య, అన్నపూర్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి రాజకీయ పార్టీగా రూపొందాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు నుండి జెడ్పీ చైర్మన్ వరకు పోటీ చేయాలి**
**బిజెపి పార్టీ ఎదుగుదల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాజకీయ పార్టీగా ఎదగాలని ప్రతి వార్డుకు పోటీ చేయాల్సిన అవసరం ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రంలో అధికారంలోకి రాగలవుతామని ఆయన పేర్కొన్నారు. దేశభక్తి, దైవభక్తి ఉంటే ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ లోను చేరాలని రాజకీయ పార్టీగా ఉనికి చాటుకోవాలంటేనే బిజెపిలో కొనసాగాలని ఆయన అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో ప్రతి వార్డులో పోటీ చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో కూడా 594 సర్పంచ్ ల అభ్యర్థుల జాబితా రూపొందించి తనకు పంపాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో పార్టీ రాజకీయ పార్టీగా రూపొందించడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి పార్టీ పటిష్టత కోసం ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బాగున్నప్పుడే రాష్ట్ర, జాతీయ స్థాయిలో పార్టీ బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రూపులు విభేదాలు పక్కన పెట్టి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ కుమార్, రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప ,పెద్దింటి నవీన్ కుమార్, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, శంకర స్వామి, యాదగిరి పేట శంకర్, కార్తీ తడకల మోహన్ రెడ్డి, ఆశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ**
**వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు**




అక్షర విజేత వైరా:-

దేశవ్యాప్తంగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెకు దేశంలో గల అన్ని ట్రేడ్ యూనియన్లు మరియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలతో పాటు భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )కూడా మద్దతు తెలుపుతూ ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ కోరారు. వైరా మండలం దాచాపురం గ్రామంలో ఐద్వా నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఐద్వా గ్రామ అధ్యక్షురాలుగా మాగంటి సుందరమ్మ , కార్యదర్శిగా మాగంటి నాగమణి, ఉపాధ్యక్షురాలుగా మాగంటి పుల్లమ్మ, సహాయ కార్యదర్శిగా పుల్లమ్మ,మాగంటి భాగ్యమ్మ మరో 15 మందితో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ మాట్లాడుతూ దేశంలో ప్రతి రోజు ఎక్కడో చోట స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు హత్యలు జరుగుతున్నాయని గత పది సంవత్సరాల మోడీ పాలలో అవి మరింత ఎక్కువ అయ్యాయని ఆమె విచారం ఎలా బుచ్చారు. కేంద్ర బిజెపి పాలనలో మైనార్టీలపై, క్రిస్టియన్ ల పై దాడులు జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళలు ఉద్యమాలలోకి వచ్చి ప్రతి ఘటించాలని కోరారు. మన రాజ్యాంగంలో రాసుకున్న లౌకికత్వం,ప్రజాస్వామ్యం, సార్వభౌమత్వానికి తూట్లు పొడిచే విధంగా పరిపాలన సాగిస్తూ రాజ్యాంగంలోకి హిందూ మత తత్వ, ఆర్ఎస్ఎస్ భావాలను చొప్పించాలని చూస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను రాజకీయపక్షాలు, ప్రగతిశీల వాదులు, ఖండించి పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో ఎం నాగేంద్ర, ఎం తులసి, వేల్పుల వసంత, వేల్పుల మణెమ్మ, మాగంటి జమలమ్మ, మాగంటి మారతమ్మ, వేల్పుల చిట్టెమ్మ, వేల్పుల రాజ్యలక్ష్మి, మాగంటి మరియమ్మ, దయామణి, కల్పన సావిత్రమ్మ, నాగరత్నమ్మ తేరేజమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

టిపిసిసి సభ్యులు, మాజీ ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రంలో లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యాని సెంటర్ ను టిపిసిసి సభ్యులు, మాజీ ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బూర శివ గౌడ్ కుటుంబ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ని ఘనంగా ఆహ్వానించారు, అనంతరం ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు, పరిశుభ్రత పాటించి నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు కస్టమర్లకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప న్యాయవాది, విద్యావేత్త అని, 33 ఏళ్ల వయస్సులో కలకత్త యూనివర్సిటీ విసి గా పనిచేసారన్నారు. అఖిల భారతీయ హిందూ మహాసభల అధ్యక్షులుగా సేవలందించి, భారతదేశ మొదటి వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా దేశానికి సేవలందించారని అన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం హిందువులలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడం ద్వారా జాతీయ పునరనిర్మాణం జరుగుతుందనే లక్ష్యంతో జన సంఘ్ స్థాపించడం జరిగిందన్నారు. జాతి ఐక్యతను ముప్పుగా భావించే ఆర్టికల్ 370ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకంచారని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహి ఛాలెంగే (ఒకే దేశానికి రెండు రాజ్యాంగలు, ఇద్దరు ప్రధానులు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు )అన్నారు. నరేంద్రమోదీ ముఖర్జీ ఆశయాలకు, ఆకాంక్షాలకనుగుణంగా 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ ను సుందరీకరణ చేయడాన్ని మనం చూస్తున్నాం అని పేర్కొన్నారు. పహాల్ గాం ఘటనకు దీటుగా ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పడం జరిగిందన్నారు, దేశ భద్రత, సమగ్రత, అభివృద్దే లక్ష్యంగా ముఖర్జీని ఆదర్శంగా తీసుకొని కేంద్రప్రభుత్వం పని చేయడం జరుగుతుందాన్నారు. ముఖర్జీ పార్టీ కోసం అహర్నిశలు శ్రామిస్తూ తన జీవితాన్నే అంకితం చేసి అతని మరణం కూడా నిర్బంధం లోనే ఒక మిస్టీగా మిగిలిపోయిందని ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా బలిదాన్ దివస్ జరుపుకుంటున్నాం అన్నారు. ముఖర్జీ ఆశయ లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త పని చేయాలనీ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శులు న్యాలం రాజు, పోతంకర్ లక్ష్మీనారాయణ, మల్లేష్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, కస్తూరి కృష్ణ, నారాయణ యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

తొలి ఏకాదశి సందర్భంగా రెజిమెంటల్ బజార్లోని శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనం చేసుకొని వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ప్రత్యేకంగా మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ పూజా కార్యక్రమాలను స్థానిక కార్పొరేటర్ కొంటాం దీపిక సమర్థవంతంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమ కృషిని అందిస్తున్న ఈఓ నాయుడు మరియు చైర్మన్ గౌరీ శంకర్, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తజన సమూహంతో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.



# విఠలేశ్వర మందిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రత్యేక పూజలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పవిత్ర తొలి ఏకాదశి సందర్భంగా నగరంలోని నాందేవ్ వాడలోని విఠలేశ్వర్ ఆలయంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై స్థానిక భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విఠల రుక్మిణీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి, భక్తులతో కలిసి హారతులు సమర్పించారు. ఆలయ పూజారుల చేతుల మీదుగా ఆయనకు పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి ఆలయ కమిటీతో ఘన స్వాగతం పలకడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి అని, ఈ మొదటి పండుగ హిందువులకు ఎంతో ప్రత్యేకమైందని అన్నారు. విష్ణు మూర్తి కృపతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యంగా రైతులకు తొలకరి వానలు కురిసే ఈ సమయంలో అనువైన వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుదీర్, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిలో మనిషిగా మారిన కుక్క

ఇంటిలో పెంచుకున్న కుక్కకు సకాలంలో టీకాలు వేయించాలి
వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రపంచ జునోసిస్ డే సందర్భంగా ఆదివారం వికారాబాద్ ఏరియా పశు వైద్యశాలలో జునోసిస్ డే ను వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కుక్క జంతువే కాకుండా ఇంట్లో మనిషిలా అయిపోయిందనీ, అందుకని మనము మన ఇంట్లో పెంచుకునే కుక్కలను క్రమం తప్పకుండా డాక్టర్ సలహాలు తీసుకుంటూ వాటికి కావలసిన వ్యాక్సిన్లు వేసుకోవాలనీ ,ఈ జునోసిస్ డే సందర్భంగా ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి డాక్టర్ కె. పూర్ణచంద్రరావుని అభినందించారు. ఈరోజు మొత్తం 36 కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చారు. ఇందులో పోలీసు కుక్కలు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ హాస్పిటల్ ఏడి పూర్ణచంద్రరావు, డాక్టర్ పరమేష్, సిబ్బంది హాజీ, అశోక్, మహేష్ జగన్ పాల్గొన్నారు.




# దొంతి గ్రామ అభివృద్ధి తన లక్ష్యం!

మొగుడంపల్లి ఆనంద్ గుప్తా.!!





అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామంలో మొగుడంపల్లి ఆనంద్ గుప్తా తన సొంత నిధులతో 77 వేలు విలువ చేసే సిమెంట్ కుర్చీలను దొంతి గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా మొగుడంపల్లి ఆనంద్ గుప్త మాట్లాడుతూ దొంతి గ్రామ అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. దొంతి గ్రామ వృద్ధులను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ దగ్గర, వైకుంఠ దామం దగ్గర, గాంధీ విగ్రహం దగ్గర, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే రేషన్ షాప్ దగ్గర, పోచమ్మ దేవాలయం దగ్గర, సిమెంట్ కుర్చీలను దొంతి గ్రామ దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తన సంపాదనలో సగభాగం గ్రామ అభివృద్ధికి కేటాయించడానికి కృషి చేస్తానని మొగుడంపల్లి ఆనంద్ గుప్తా అన్నారు.

# ప్రభుత్వం పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

## - డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

రాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థికపరమైన పెండింగ్ బిల్లులు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండడంవల్ల ఉపాధ్యాయులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శంతన్ డిమాండ్ చేసారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం. బాలయ్య అధ్యక్షతన ఆదివారం నిజామాబాదులోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఓమాజి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు, సంస్థ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సమావేశంలో అనేక ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై చర్చిస్తూ 2024 ఏప్రిల్ నుంచి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు నేటి వరకు కూడా పెన్షనరీ బెనిఫిట్స్ అందించడం జరగడం లేదనీ, గత ప్రభుత్వ కాలం నుండి కూడా పేరుకుపోయి ఉన్న పెండింగ్ బిల్లుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘము ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో సమావేశమై ప్రతి నెల 700 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లు క్లియర్ చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేరడం లేదని,అదేవిధంగా పిఆర్సి అమలు గడువు ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు అయినప్పటికీ కూడా పిఆర్సిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నదనీ, తక్షణమే పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి విడుదల చేసిన ఉత్తర్వులలో గల అసంబద్ధతను,అశాస్త్రీయతను పరిశీలించి, ప్రాథమిక విద్యా స్థాయిలో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండటం సరికాదని వెంటనే అట్టి ఉత్తర్వులను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాలయ్య, ఒమాజీ లు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా నలుగుతున్న సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి జిల్లా ఉప విద్యాధికారి పోస్టులు, మండల విద్యాధికారి పోస్టులు, డైట్ లెక్చరర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ పి. విజయ్ కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న కేజీబీవి, మోడల్ స్కూల్, ఆశ్రమ,గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించాలని అలాగే ఇటీవల జరిగిన అక్రమ డిప్యూటేషన్ లపై తగు విచారణ జరిపించి అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ,ఉపాధ్యక్షులు దాసు, జిల్లా కార్యదర్శి షేక్ మదర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంకు రోడ్డు వేయాలని ఎమ్మెల్యేకి వినతి



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-


శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం దేవాలయ కమిటి కొత్తగా ఏర్పడిన సందర్భంగా ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా గుడి రోడ్డు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి శ్రావణ మాసం కల్యాణంలోపు రోడ్డు వేయాలని ఆదేశించారు. అందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఛైర్మెన్ శెట్టి శివకుమార్, అధ్యక్షులు మయిని ఆనందప్ప, ప్రధాన కార్యదర్శి పట్నంశెట్టి విశ్వనాథ్, కోశాధికారి మాడపతి పవన్, ఉపద్యక్షులు మయిని రమేష్, సలహాదారులు నెల్లి శివకుమార్, కర్రె ప్రభు, ఎన్ను గోవర్ధన్ రెడ్డి, గుండ్ల మహేష్, చికటిమల్ల బాల్ రాజ్, భాను ఎడ్ల నగేష్, శెట్టి యదప్ప, గుండ్ల కిషోర్, మయిని అమర్ నాథ్, పొగాకు రమేష్ పాల్గొన్నారు.

## శివంపేట మండలంలో అసైదులా.!

## కులమతాలకు అతీతంగా మొహరం.!!

### మొహరంవేడుకల్లో పాల్గొని విరాళం అందచేసిన సంఘ సేవకులు.!!!

అక్షర విజేత, శివంపేట.






మతసామరస్యానికి ప్రత్యేక గా నిలిచిన మొహరం శివంపేట మండలంలోని వివిధ గ్రామాలలో సందడిగా మొహరం వేడుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట మండలంలోని బిజిలి పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొహరం వేడుకల్లో ముఖ్య అతిథులుగా శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మొహరం వేడుకల్లో పాల్గొని పీర్ల ను దర్శించుకున్నారు. అనంతరం తాజా మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ చరిత్ర ప్రకారం మొహరం మాసం ఇస్లామిక్ నూతన సంవత్సరం ఆరంభాన్ని సూచిస్తుంది అని అన్నారు. పది రోజులపాటు జరిగిన యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ వీరమరణం పొందారని ముస్లింలు నమ్ముతారు అని అన్నారు. ఆయనకు శాంతి కలగాలని ముస్లింలు మొహరం నెలలోని 9 మరియు 10 రోజుల్లో ఉపవాస దీక్షలు చేపడుతారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పజిల్ అజీజ్, పోచయ్య, కిషోర్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, సాటర్ హరి హుస్సేన్, మరియు బిజిలిపురం ముస్లిం సోదరులు, గ్రామ ప్రజలు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు మొహరం వేడుకల్లో పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం వినాయక్ నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాదు వినాయక నగర్ లోని రాజా రెడ్డి నిలయములో రెడ్డి సంక్షేమ సంఘం వినాయక్ నగర్ (రిజిస్ట్రేషన్ నెం.369) సభ్యులందరి సమక్షంలో నూతనంగా ఎన్నిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పాత కార్యవర్గం సమయం ముగిసినందున ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. సంఘ అధ్యక్షులుగా గాదారి సంజీవరెడ్డి, కార్యదర్శిగా మోతే నవీన్ రెడ్డి, కోశాధికారిగా అర్కల శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎడ్ల దామోదర్ రెడ్డి, అంగలి మురళీధర్ రెడ్డిలను ఎన్నుకోగా, సంయుక్త కార్యదర్శిగా కుమార్ రెడ్డి , గౌరవ సలహాదార్లు చిన్నపట్ల విజయేందర్ రెడ్డి, గుడిపల్లి నాగిరెడ్డి, కోతి చంద్రశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, ఈసీ మెంబర్లుగా మూల జనార్దన్ రెడ్డి, ఏరా వినోద్ రెడ్డి,బేతి రవీందర్ రెడ్డి, మోస్రా గంగారెడ్డి, .సాయరెడ్డి, లీగల్ అడ్వైజర్ సుభాష్ రెడ్డి పూర్తి సంఘ సభ్యుల సహకారంతో ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని రెడ్డి సంఘ సభ్యులు అందరూ కలిసి ఎన్నిక జరిపినందుకు గాదరి సంజీవరెడ్డి అధ్యక్షులు పూర్తి కమిటీ వారందరూ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## ఆశాడి ఉత్సవాలలో పాల్గొన్న ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

వైభవంగా కొనసాగుతున్న 94 వ ఆశాడి ఉత్సవాలు



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం భవానందపురం శ్రీ పాండురంగ ఆశ్రమం లో 94 వ ఆశాడి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆదివారం ఆశాడి ఉత్సవాలలో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ పాల్గొని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ పాండురంగ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, 94వ ఆశాడి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్,నాయకులు అత్తెల్లి శ్రీనివాస్, మర్కంటి కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



అక్షర విజేత కాప్రా చర్లపల్లి:

చర్లపల్లి ఇండస్ట్రియల్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన గోవింద్ రెడ్డి మరియు చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కార్యవర్గాన్నిఅభినందించారు. నూతన కార్యవర్గం కు అన్ని రకాలుగా సహాయాన్ని అందిస్తామని బండారి లక్ష్మారెడ్డి తెలియజేశారు.చర్లపల్లి ఇండస్ట్రియల్ రంగాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం రెడ్డి , హరీష్ రెడ్డి , రవి నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రాం వర్ధంతి..!



అక్షర విజేత, పరకాల /హనుమకొండ.

హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో ఆదివారం రోజున.. అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు.. జగ్జీవన్ రాం వర్ధంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 5, 1908 రోజున జన్మించిన జగ్జీవన్ రాం.. జులై 6, 1986 రోజున మరణించి పేరొందిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త అని ఆయన అన్నారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన రాజకీయవేత్త అని ఆయన అభివర్ణించారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించిన మహానుభావుడు అని ఆయన అన్నారు. 1935 వ సంవత్సరంలో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు అని ఆయన అన్నారు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లక్క పేట కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానూరి రాజు, ఆంజనేయ టెంపుల్ డైరెక్టర్ నెట్టే బాలరాజు, మాజీ సర్పంచ్ లతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు దుమ్మటి దాసు, దొమ్మటి శంకర్, పైడిశాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు అని ఆయన అన్నారు.

# ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అందేలా శ్రీరాములు అందెల






**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, ఆధ్వర్యంలో అల్మాస్గూడ లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, హాజరై డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బిజెపి జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మలేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, దడిగ శంకర్, బంగారు అనిత ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, అమిత శ్రీశైలం చారి, జక్కిడి మధుసూదన్ రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, ఎల్చల భాస్కర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శూర కర్ణ రెడ్డి, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, రాముడి మహేందర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, రాంబాబు గౌడ్, లక్ష్మీనారాయణ యాదవ్, బంగారు రవికాంత్, జంగా చారి, రోజా రాణి, శ్రీకాంత్ రెడ్డి, బిట్టు, సతీష్ నంద, పవన్ కుమార్ పటేల్, అడికే రవితేజ, శ్రీధర్ నాయక్, నరేందర్ చారి, కుమార్ చారి వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలు!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రమైన శివంపేటలో మొహరం పీర్ల పండుగ సందర్భంగా శివంపేట్ లో ఘనంగా మొహరం పండుగ వేడుకలను నిర్వహించారు గూడూరు శివంపేట గ్రామాల్లోనూ గ్రామాల్లోనూ ఊరేగించారు. కులమతాలకతీతంగా హిందూ ముస్లిం మహిళలు మొహరం పండుగ సందర్భంగా పీర్లకు దటీలు కూడకలు ఊదు బెల్లం సమర్పించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. అలాగ చుట్టూ అలా అలా చుట్టూ అలా ఈ బలై ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు. 9వ రోజు సందర్భంగా మండల వ్యాప్తంగా మొహరం పీర్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తెలంగాణ సాంస్కృతికి సంబంధించిన జానపద గేయాలు పాడుతూ ఆడుతూ హిందూ ముస్లిం అనే భేదం లేకుండా కుల మతాలకతీతంగా మొహరం పీర్ల పండుగ వేడుకలను నిర్వహించారు. 10వ రోజు ఆదివారం సాయంత్రం ఘనంగా మొహరం పీర్ల పండుగ వేడుకలు ముగిస్తాయని స్థానిక పెద్ద చెరువులో సాయంత్రం పీర్ల నిమజ్జనం షేక్ అబ్దుల్ అజీజ్. హమీతు. గోరేమియా. ఎండి పాషా. ఎండి మోయిన్. షేక్ సల్మాన్. ఎండి ఖదీర్. సద్దాం షబ్బీర్ షైక్ కరీం అన్సర్ అలీ సమీర్ గుడు సాబ్. ఆ గ్రామాల్లో కూడా మొహరం పండుగ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.



# పుచ్చకాయల వీరభద్రం కుటుంబను పరామర్శించిన మంత్రి పొంగులేటి,ఎంపీ రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే కోరం కనకయ్య





**అక్షర విజేత కామేపల్లి:**

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామానికి చెందిన టిపిసిసి మెంబర్, కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, పుచ్చకాయల వీరనారాయణ యాదవ్ ల మాతృమూర్తి అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, బొర్రా రాజశేఖర్ అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబమును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రత్యక్ష దైవమైన జన్మనిచ్చిన తల్లి మరణం ప్రతి బిడ్డకు ఆశనిపాతం లాంటిదని, అమ్మ మనకు పంచిన ప్రేమను గుర్తు చేసుకుంటూ జీవితంలో సాగిపోవాల్సిందిగా పొంగులేటి సూచించారు. తదనంతరం కొత్త లింగాల సెంటర్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్ట శ్రీను శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. పొంగులేటి రాకడ తెలిసిన అభిమానులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు జగన్నాథ రెడ్డి, గోపిరెడ్డి, మాలోత్ సరి రాం, రాయల లక్ష్మయ్య, పుచ్చకాయల సత్యనారాయణ, మద్దిని నరసింహారావు, సత్తి వీరబాబు బొడ్డు లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు గుగులోత్ రవి, సుశీల, జరుపల లక్ష్మణ్, చింటూ, రామకృష్ణ, సుమన్, మోహన్, , భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, తోటకూరి శివయ్య, శీలం పుల్లయ్య.

# ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**౨-ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి..**



**అక్షర విజేత,ఉప్పల్:**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ లోని అదివారం పద్మావతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అరవింద్ శ్రీనివాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు, శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం, వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి, ఎల్ ఎస్ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రమేష్, విజయ రాములు, సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అభి, ఆంజనేయులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ శాఖ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు సంవిధాన్లు, రెండు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదు అనే నినాదంతో కాశ్మీర్ ఈ దేశంలోనే భాగం అని తెలియజేసిన మహెూన్నతమైన వ్యక్తిని స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బచ్చిగాళ్ల రమేష్, కొత్త రాంరెడ్డి, అలమాటీ నర్సింహా రెడ్డి, బల్ దేవురెడ్డి, అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ జయంతి వేడుకలు




**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



మల్యాల మండలంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు.గొప్ప దేశభక్తి,దూర దృష్టి గల నాయకుడు,విద్యా వేత్త, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం జీవించారు దేశం కోసం మరణించారని,ఒకే దేశంలో రెండు జెండాలు,రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు అనే చట్టాన్ని తిరస్కరించాలని,అతి చిన్న వయసులోనే కలకత్తా విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా నియమితులయ్యారన్నారు. విద్యా,రాజకీయ,సమాజం సంస్కృతి ఇలా అన్ని రంగాలలో గణనీయమైన కృషి చేశారన్నారు.వారి సిద్ధాంతాలకు వారి ఆశయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ ప్రయాస్ సబ్ కా విశ్వాస్ అనే మంత్రాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘని రవి,బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్,బొట్ల ప్రసాద్,కటకం లత, డబ్బు గోవర్ధన్ రెడ్డి,నక్క ఆనందం,జనగం రాములు, రుత్త కిషన్,బండారి రాజు,ముత్యాల మధు,కటకం హర్షవర్ధన్,నల్ల జీవన్ రెడ్డి,జిల్లాల రమేష్,మేదరి ప్రభాకర్,ముద్దమల్ల స్వామి,డానియల్,దేవరాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**అక్షర విజేత.**
**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ ఈ రోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లోని కేబి నగర్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా గడువులోగా పూర్తి చెయ్యాలని లబ్ధిదారులకు చెప్పడం జరిగింది వారి వెంట స్థానిక కాంగ్రెస్ వాంకిడి యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్,మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు,లబ్ధిదారులు పాల్గొన్నారు

# భక్తజన సంద్రంగా మారిన పాండురంగ ఆశ్రమం

**అక్షర విజేత గజ్వేల్:**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాండురంగ ఆశ్రమం తొలి ఏకాదశి అయిన ఆదివారం భక్తజనసంద్రంతో కికిరిసిపోయింది. ఎక్కడ చూసినా భక్తజనం పులకించి కనిపించారు. క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు గంటన్నరకు పైగా దర్శనానికి సమయం పట్టింది. ఉదయం శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి వారు వేంచేసి పాండురంగ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారు స్వయంగా భజన చెబుతూ భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో ఓలలాడించారు. ఉదయమే ప్రారంభమైన ఉపహారం తేనేరు సేవలు భక్తులకు నిరంతరం అందుబాటులో ఉన్నాయి. ఉదయం మెల్లగా ప్రారంభమైన భర్త జనం సాయంత్రానికి ఇసుకేస్తే రాలనంతగా పాండురంగ ఆశ్రమ ప్రాంగణం అంతా వేల సంఖ్యలో ప్రజలతో నిండిపోయింది. ఓవైపు ప్రధానాలయం మీద భక్తులు పులకించి భజనలు చేస్తుండగా.. సాదమంటపంపై సాంస్కృతిక కార్యక్రమాల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రం నలుమూలలతో పాటు హైదరాబాదు నుంచి వచ్చిన సంగీత సాహిత్య సాంస్కృతిక కళాకారులు తమ ఆధ్యాత్మిక ప్రదర్శన ద్వారా స్వామివారికి వందనం సమర్పించుకున్నారు. పిఆర్టియు ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, ఎఫ్ టి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రముఖులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. బృందాలుగా ఆశ్రమానికి విచ్చేస్తున్న భక్తులు ఓ వైపు కోలాటాలు భజనలు మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల్లో మమేకమవుతున్నారు. రాత్రంతా జాగారం చేసి తెల్లవారుజామునే జల్లు స్నానం చేసి ఆ రంగన్ని దర్శించుకుని అన్న పూజలు తిలకించి అన్న ప్రసాదాలను స్వీకరిస్తారు.

# పద్య పద భారతి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి కార్యక్రమం

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండల కేంద్రంలోని విఠలేశ్వర దేవాలయంలో పద్య పద్య భారతి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భజనలు ధార్మిక ప్రసంగం కార్యక్రమాలు సంగీత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ తూర్పు మల్లారెడ్డి, ప్రముఖ కవి గంట మనోహర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తొలి ఏకాదశి ప్రాముఖ్యతను చాతుర్మాస్య విశిష్టతను వివరిస్తూ ప్రపంచంలో భారతీయ ధర్మం గొప్పదని ప్రపంచం కన్ను తెరవక ముందే భారత దేశంలో జ్ఞాన దీప్తి వెలుగొందిందని అన్నారు. మన పండుగల సంస్కృతి సంప్రదాయాలు విశిష్టతను నేటి సమాజం గుర్తించి ఆచరించి భౌతిక జీవితమే కాకుండా ఆధ్యాత్మిక జీవితానికి కూడా సమయాన్ని కేటాయించి జన్మ తరింప చేసుకోవాలన్నారు.గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయ నిర్మాణ గొప్పదనాన్ని దేహంతో దేవాలయ నిర్మాణాన్ని దానిలో ఉన్న గొప్ప దనాన్ని వివరించారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మన నాగరికత మన ధర్మం ధ్వంసం కాకుండా రక్షించబడాలంటే నేటి యువత ఆధ్యాత్మికత వైపు వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్య పద భారతి అధ్యక్షులు బొబ్లాద్ రాఘవేంద్ర ఆచార్యులు, గౌరవాధ్యక్షులు బందేప్ప గౌడ్, అవధాని మలుగ అంజయ్య, కార్యదర్శి డాక్టర్ మున్నూరు రాజు,ఉపాధ్యక్షులు విశ్వనాథం, ఎన్నారం శ్రీనివాస్, మల్కనెల్లి లాల్ రెడ్డి, శ్రీనివాసచారి,విఠల్, ఆచారి, బండి మల్లికార్జున్, యాదయ్య, సుధాకర్ రెడ్డి, అరుణ, కొండాపురం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీలో ప్రభుత్వ పాఠశాలల 6 విద్యార్థులు ఎంపిక




**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి ఆరుగురు విద్యార్థులకు బాసరలోని త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి డి.సమ్మి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీహెచ్ఎస్ తిమ్మాపూర్ పాఠశాల విద్యార్థిని పివి అస్మిత, నల్ల సాయికుమార్, జడ్.పి.హెచ్.ఎస్ శెట్టిపల్లి విద్యార్థిని యు.సాహిత్య, జడ్పీహెచ్ఎస్ సుంకేట్ విద్యార్థినిలు బండి అనుశ్రీ, అంకం శ్రీహిత, వేముల నిహారికలకు త్రిబుల్ ఐటీలో సీట్లు రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. అలాగే ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# కమ్మర్‌పల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా లుక్కా గంగాధర్



**అక్షర విజేత, మోర్తాడ్ :**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ మాజీ అధ్యక్షుడు పృథ్వీ రాజ్ సమక్షంలో ఆదివారం కమ్మర్ పల్లి మండల లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమ్మర్ పల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా లుక్కా గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా సున్నపు మోహన్ నోముల నరేందర్ ప్రధాన కార్యదర్శి రేవతి గంగాధర్ కోశాధికారిగా తెడ్డు రమేష్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే కాలంలో మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హైమద్ హుస్సేన్ చింత ప్రదీప్ బద్దం రాజశేఖర్ గోపిడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.55,000 విరాళామందించిన తన్నీరు హరీష్ రావు

**అక్షర విజేత కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ కాప్రా లోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం సుమారు 12లక్షల వ్యయం తో షెడ్ నిర్మాణం చేపట్టతలచిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు- ఎస్ ఆర్ సి యండి తన్నీరు శ్రీహరి రూ. 55,000/-వేల రూపాయలుచెక్కుఅందించారు.ఆలయ ప్రాంగణంలో షెడ్ ఏర్పాటుచేయాలనే విషయాన్నీ వివరించిన వెంటనే రూ. 55వేల రూపాయల డొనేషన్ అందించిన తన్నీరు శ్రీహరిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ట్రస్ట్ సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఓర్ల శ్రీధర్ రెడ్డి, జి సత్యనారాయణ , ఆలయ ప్రధానార్చకులు రవి మూర్తి శర్మ మరియు ఆలయ క్లర్క్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# క్రీడాలు మానసికంగా ఉల్లాసనిస్తాయి నాగ మునయ్య




**అక్షర విజేత గజ్వేల్:**

క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని గజ్వేల్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నాగమున్నయ్య అన్నారు. గజ్వేల్ పట్టణంలోని బాక్స్ క్రికెట్ గ్రౌండ్లో వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం రోజు అట్టహాసంగా జరిగింది.ఇందులో మొత్తం 12 టీములు పాల్గొనగా ఫైనల్ కీ రెండు టీములు బాలాజీ న్యూరో ఆక్సీకేర్ హాస్పిటల్ ఫైనల్ లో పోటాపోటీగా జరిగిన ఆటలో ఆక్సికేర్ హాస్పిటల్ విన్నర్ గా విజయం సాధించింది. బాలాజీ న్యూరో హాస్పిటల్ రన్నర్ గా నిలిచింది. ఈ కార్యక్రమం అనంతరం ప్రతి టీం ప్లేయర్స్ కు వెల్నెస్ హాస్పిటల్స్ విపి. జి ఎస్ రెడ్డి. మరియు జిఎం. టి.ఆర్ రెడ్డి మరియు గజ్వేల్ ఐఎంఏ అధ్యక్షులు నాగ మునయ్య ప్లేయర్స్ కి అందరికీ బహుమతులను అలాగే మెడల్స్ ని గిఫ్ట్ ప్రైజ్ ప్రతి ప్లేయర్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షుడు నాగ మునయ్య మాట్లాడుతూ ముందుగా వెల్నెస్ హాస్పిటల్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో జరపాలని వెల్నెస్ హాస్పిటల్ ద్వారా ఇంకా మంచి మంచి సేవలు ప్రజలకు ఎన్నో అందించాలని ఆయన కోరారు. వెల్నెస్ హాస్పిటల్ ని ప్రత్యేకంగా ఆయన అభినందించారు.

# ఫలాంబరీదేవిగా వనదుర్గాదేవి

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల వనదుర్గాదేవికి ఘనంగా బోనాలు




**అక్షరవిజేత,పాపన్నపేట**

తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆదివారం రోజు భక్తులు పోటెత్తారు.

ఫలాంబరీదేవిగా వనదుర్గమ్మ వివిధ రకాల ఫలాలతో శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం,

గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు పార్థీవశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా వివిధ రకాల ఫలాలతో ఫలాంబరీదేవిగా అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు.

**దప్పుచప్పులు... బోనాల**

ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హెూరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,నిమ్మకాయలు, స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# బాసర ఐఐటీలో ఇమాంపేట మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం








**అక్షర విజేత సూర్యాపేట**




బాసర ఐఐటీ 2025 ప్రవేశ ఫలితాలలో సూర్యాపేట జిల్లా నుండి 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అందులో ఇమాంపేట మోడల్ స్కూల్ నుండి 8 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని ప్రిన్సిపల్ బీసు రమేష్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈశ్వర్, సాయి మాధురి, జ్యోతి, రోహిత్, మోహన్ చంద్, హరిని, సౌజన్య,లిఖిత లకు సహకరించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి బత్తుల




**అక్షర విజేత బూర్గంపాడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

బూర్గంపాడు మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయం లో జరిగిన జనరల్ బాడీ సమావేశం.సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్ ప్రజాపంథ పార్టీ.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని మరియు రద్దు చేసుకోవాలని.పెట్టుబడిదారులకు ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసే అందుకు తీసుకొస్తున్న నాలుగు.లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ జులై 9న జరగబోయే సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోనే కార్మిక సంఘాలు ఉద్యోగ వర్గం రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు కూడ పాల్గొని జయప్రదం చేయాలని. కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు అసోసియేషన్ యూనియన్లు పిలుపునిచ్చాయి.

ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలవాలని. విజ్ఞప్తి చేస్తున్నాం లేబర్ కోడ్ లు అమలకు వ్యతిరేకంగా 2025 జులై 9న బిజెపి ప్రభుత్వానికి. వ్యతిరేకంగా పెద్ద ఎత్తున సార్వత్రిక సమ్మెనుఉదృతంగా సమ్మె జరగాలని.బిజెపి పాలిట రాష్ట్రాల్లో 8 నుండి 10 గంటలు పని అమలు చేస్తున్నారని. అందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను ప్రజలు పాల్గొని కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పూల పెల్లి సుధాకర్ రెడ్డి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ మండల. కార్యదర్శి బీ మల్సూర్ ,సిపిఎం పార్టీ మరల కమిటీ సభ్యులు కనకం వెంకటేష్. షేక్అబిదా. ఐటిసి కాంట్రాక్ట్ కార్మిక నాయకులు జనరల్ సెక్రెటరీ షేక్ పాషా అధ్యక్షులు కందాల వెంకటరెడ్డి.వృక్ష కార్మిక నాయకులురాంబాబు.తదితరులు పాల్గొన్నారు.

# వెల గట్టలేని వైభోగం...తిరుగులేని నమ్మకం

# ఏకాధి సిల్వర్ జ్యువెలరీ

## ఏకాధి సిల్వర్ జ్యువెలరీ షోరూమ్‌ని ప్రారంభించిన ప్రముఖ నటి యాంకర్ అనసూయ భరద్వాజ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి





నిజామాబాద్ నగర వాసులను ముఖ్యంగా బంగారు, వెండి నగలంటే మక్కువ గల మహిళలను ఆకట్టుకునేలా నూతనంగా ఏకాధి జ్యువెలరీ షోరూంను ప్రముఖ నటి, టెలివిజన్ హోస్ట్ అనసూయ భరద్వాజ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తో కలిసి ప్రారంభించారు. ఆదివారం నగరంలోని హైదరాబాద్ రోడ్డులో నిఖిల్ సాయి చౌరస్తాలో జ్యువెలరీ గ్రాండ్ ను ప్రారంభించారు. ఇది బ్రాండ్ చక్కదనం, వెండి హస్తకళలో అత్యుత్తమ ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని అన్నారు. జ్యువెలరీ గ్రాండ్ ప్రారంభోత్సవ వేడుకలో స్థానిక పలువురు మహిళలు నగల ప్రియులతో కలిసి నటి అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌కు పేరుగాంచిన అనసూయ, సాంప్రదాయ, పురాతన, సమకాలీన డిజైన్‌లతో సహా ఏకాధి ప్రత్యేకతతో విస్తృత శ్రేణి సున్నితమైన వెండి ఆభరణాల సేకరణలను చూసి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ, "వారసత్వం, హస్తకళను ప్రోత్సహించే వాటిలో భాగం కావడం ఎల్లప్పుడూ సంతోషాన్నిస్తుందని, ఏకాధి సిల్వర్ జ్యువెలరీ సంప్రదాయం, ఆధునిక డిజైన్‌ల మేళవింపుతో ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందిస్తోందని అన్నారు. ఇది వెండి ఆభరణాల ప్రియులందరికీ వన్-స్టాప్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. నిజామాబాద్ నడిబొడ్డున ఉన్న ఈ కొత్త షోరూమ్ విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుందని, నాణ్యత, విశ్వాసం కస్టమర్ సంతృప్తి కోసం ఏకాధి నిబద్ధతను కొనసాగిస్తుందని అన్నారు. ఈ లాంచ్‌ను పురస్కరించుకుని, ఏకాధి సిల్వర్ జ్యువెలరీ ప్రత్యేకమైన ఆషాడం పండుగ ఆఫర్‌లను అందిస్తోంది, ఇది పరిమిత కాలానికి చెల్లుబాటవుతుందని, కస్టమర్‌లు చేతితో తయారు చేసిన వెండి ఆభరణాలు, బహుమతి వస్తువులు, పూజా వస్తువులు, మరిన్నింటిని ఆకర్షణీయమైన ధరలలో అన్వేషించవచ్చని తెలిపారు. విలాసవంతమైన వెండి ఆభరణాలు, బంగారం వలె రూపొందించబడ్డాయని అన్నారు. సాంప్రదాయ బంగారు కళాకారులచే రూపొందించబడిన ప్రీమియం చేతితో తయారు చేసిన వెండి ఆభరణాలను ఏకాధి తీసుకువస్తుంది. అదే వైభవం, ముగింపు, బంగారం వంటి వివరాలను అందిస్తూ, ఏకాధి యొక్క స్వచ్ఛమైన వెండి సేకరణలు వివాహాలు, పండుగ దుస్తులు, రోజువారీ సొబగుల కోసం ఖచ్చితంగా సరిపోతాయి" అని ఫ్రాంచైజర్ సంతోష్ అన్నారు. రాజమండ్రి, హైదరాబాద్‌లోని తమ స్టోర్‌లు ఘనవిజయం సాధించిన తర్వాత, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న లగ్జరీ వెండి ఆభరణాల బ్రాండ్ ఏకాధి తన మూడవ స్టోర్‌ను నిజామాబాద్‌లో ప్రారంభిస్తోంది. నటి అనసూయ భరద్వాజ్‌తో కలిసి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ధనపాల్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తాతో కలిసి ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ మైలురాయిని మా కస్టమర్‌లతో పంచుకోవడం, వారి వేడుకలకు ఆనందాన్ని జోడించే ఉత్తేజకరమైన లాంచ్ ఆఫర్‌లను పరిచయం చేయడం మాకు అపారమైన ఆనందాన్ని ఇస్తుందని ఏకాధి జువెలరీ డైరెక్టర్ వేణు రాచకొండ డైరెక్టర్, ఏకాధి తెలిపారు. ఈ విస్తరణ ప్రతి పట్టణానికి ఏకాధిని చేరువ చేయాలనే మా లక్ష్యంలో భాగం, కస్టమర్లు ఎక్కువ దూరం ప్రయాణించకుండానే అందమైన వెండి ఆభరణాలను పొందవచ్చని అన్నారు. దక్షిణ భారతదేశంలోని ప్రతి కుటుంబానికి చేరువ కావాలని తాము కోరుకుంటున్నామని ఏకాధి డైరెక్టర్ శివ చరణ్ వుప్పలంచి తెలిపారు. తాము రాబోయే వివాహది, పండుగల సీజన్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన తాజా సేకరణల విస్తృత శ్రేణిని జోడించామని అన్నారు. ముఖ్యంగా పెళ్లి సెట్ల నుండి రోజువారీ ఆభరణాల వరకు, ప్రతి సందర్భంలోనూ ఏదో ఒక అంశం ఉంటుందని ఏకాధి డైరెక్టర్ సప్నా వుప్పలంచి చెప్పారు.

**తమ ప్రత్యేకమైన లాంచ్ ఆఫర్లు**

గ్రాండ్ ఓపెనింగ్‌ను జరుపుకోవడానికి, ఏకాధి మూడు పరిమిత-సమయ ప్రారంభ ఆఫర్‌లను అందిస్తోందని ఏకాధి నిర్వాహకులు తెలిపారు. రూ, 1 లక్ష విలువైన కొనుగోళ్లపై రూ.50,000 విలువైన మ్యాచింగ్ టాప్‌లతో డైమండ్ లాంటి నెక్లెస్, అలాగే రూ.50,000 కొనుగోళ్లపై రూ.25,000 విలువైన అందమైన నెక్లెస్, రూ.25,000 కొనుగోళ్లపై రూ.12,500 విలువైన గుండు మాల ఉచితంగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## కుటుంబ సమేతంగా పాండురంగ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లాలోని మర్కూక్ మండలం భవనాధాపూర్ లోని శ్రీ పాండురంగ శ్రమ 94వ ఆశాడి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పాండురంగస్వామి వారిని కుటుంబ సమేతంగా ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిఆర్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి లు ఆశ్రమం లోప్రత్యేక పూజలు నిర్వహించి పాండురంగ స్వామిని దర్శించుకున్నారు.

**మాధవానంద స్వామి వారి ప్రత్యేక ఆశీస్సులు**

శ్రీ పాండురంగ ఆశ్రమాన్ని సందర్శించిన గురు మదనానంద సరస్వతి పీఠాధిశ్వరులు మాధవానంద స్వామి వారు వాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి కిపిఆర్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి కి పిఆర్ టియు బృందానికి ఆశీస్సులు అందజేసిన మాధవానంద సరస్వతీ స్వామి వారు ఎమ్మెల్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో పాటు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు యర్కల రామేశ్వర్ గౌడ్ ,మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురుప్పల ఆనంద రెడ్డి ,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ ,మర్కుక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేబల్లి శ్రీనివాసరావ్ ,తుమ్మ కుమార్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నారెడ్డి రామకృష్ణారెడ్డి , కత్తుల బాపు రెడ్డి, పాతూరి సుజాత,పాతూరి రమాదేవి, సీనియర్ నాయకులు రమణారావు,తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలపై, మహనీయుల విగ్రహాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆలయాలకు, మహనీయుల విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిం దని దాడులకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ పేర్కొన్నారు. ఆదివా రం వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం వికారాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ ఐటిఐ కళాశాల ప్రాంగణంలో ఉన్న హనుమాన్ ఆలయంలోని విగ్రహాన్ని కొంతమంది దుండగులు ధ్వంసం చేశారని వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ జన సమూహం ఉండే ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఎడమ చేతిని గుర్తు తెలియని దుండగులు విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. ఆలయాలపై మహనీయుల విగ్రహాలపై ఇలాంటి దాడులు జరుగుతుంటే అధికారులు మొద్దు నిధులలో ఉన్నారని ఈ ప్రభుత్వం హయాంలో రక్షణ లేకుండా పోతుందని ఆయన మండిపడ్డారు. వెంటనే ఇలాంటి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. భవిష్యత్తులో ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## పేద పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణి

**గొప్పమనసు చాటుకున్న నర్రా బిక్షపతి పటేల్**



అక్షర విజేత పటాన్చెరువు

పటాన్చెరు సీనియర్ కార్మిక నాయకులు నర్రా బిక్షపతి పటేల్ పేద పిల్లల పట్ల తన గొప్ప మనసు చాటుకున్నారు. నూతన విద్య సంవత్సరంలో పుస్తకాల కొనుగోలుకు తల్లితండ్రులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని పేద పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నర్రా బిక్షపతి పటేల్ మాట్లాడుతూ తనకు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టం అని, ప్రతి రోజునేను బయటకు వెళ్లే ముందు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తారని అందరు పేదలు కావడంతో నోట్ పుస్తకాల పంపిణి చేసానని, ప్రతి సంవత్సరం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయికోటి భోజయ్య,జిత్తయ్య,లక్కదొడ్డి బుచ్చయ్య,నర్ర సుధాకర్, ఎం.డి కరీం,ఎం.డి సర్ఫ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ పరిధిలో పర్యటించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి

అక్షరజేత, కీసర నాగారం:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి 14 వ వార్డు సంతోష్ నగర్ కాలనీ అధ్యక్షులు హనుమంతరావు మరియు సూర్య ఎంక్లేవ్ అధ్యక్షులు విటల్ పిలుపుమేరకు సంతోష్ నగర్ మరియు సూర్య ఎంక్లేవ్ కాలనీలు సందర్శించి కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రాజు , రామకృష్ణ చారి , కేశవ రెడ్డి , కాలనీవాసులు పాల్గొనడం జరిగింది. కాలనీలలో సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. సమస్యల్ని ఒకదానిని ఒకటి పరిష్కారం చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## కోటగుళ్ళ లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



అక్షర విజేత, గణపురం :

గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరా లయం కోటగుళ్ళ లో ఆదివారం తొలి ఏకాదశిపర్వదినాన్నిపురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అలంకరణ తో ఘనంగా పూజలు నిర్వహించారు. కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఉదయం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా ఏడాది లో తొలి పండుగ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బండారు రాజా

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా సూర్యాపేటకు చెందిన బండారు రాజా ను నియమించినట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో బండారు రాజాకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం గౌరవాన్ని నిలబెట్టడం కొరకు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని తెలిపారు. బండారు రాజా మాట్లాడుతూ సంఘంలో ఆర్యవైశ్యుల గౌరవ ప్రతిష్టల కొరకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు మా శెట్టి అనంత రాములు మాజీ కార్యదర్శి గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..



## ఇక్కడే చదవాలనిపిస్తుంది కాని తలదాచుకోలేని బాధ నిద్రలోనూ వెంటాడుతుంది"

**హాస్టల్ లేక విద్య ఆగిపోతుందనే భయంతో బాన్సువాడ విద్యార్థుల విన్నపం**



అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి

"కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో ఇక్కడి టీచర్లు బోధించే తీరే వేరు. పాఠాలు పాటల్లో కరుగుతాయి. తర్కాలు కథల్లో నాటిస్తారు. నిద్రలేని రాత్రులు చదువు కోసం కాదు... తలదాచుకోలేనందుకు. ఇక్కడే చదవాలని మనసున్నా, హాస్టల్ లేక మమ్మల్ని వెనక్కి లాగుతోంది."ఇది బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ఓ విద్యార్థి గుండెతాళం మాట. ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు, నూతన అధ్యాపకుల రాకతో కళాశాలలో విద్యామానం పెరిగింది. తరగతుల్లో బోధన వినూత్నంగా, ఆకర్షణీయంగా ఉండటంతో విద్యార్థుల్లో నూతన ఆశలు చిగురించాయి. కానీ...

వీరంతా పేదలే. వీరి తల్లిదండ్రులు వ్యవసాయం రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు. చదువులో ఆశ ఉంది కానీ హాస్టల్ సదుపాయం లేదు. వీరు ప్రభుత్వాన్ని ఒకే ఒక్క అభ్యర్థనతో ప్రార్థిస్తున్నారు:"కనీసం ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌లో సీట్లు పెంచండి. మేం అడుగుతున్నది పూట భోజనం కోసం కాదు, మా భవ్యిత్తు కోసం"

"ఇక్కడి బోధన వల్ల చదువు పట్ల ఆసక్తి కలిగింది. ఇలాంటి టీచర్ల దగ్గరే మేము చదవాలి. మాకు వసతి కల్పిస్తే మా జీవితం మారుతుంది" అని విద్యార్థులు కన్నీటి గళంతో విన్నవిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన అధికార యంత్రాంగం, స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి సీట్ల పెంపునకు కృషి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చదువు కోసం పిల్లలు కన్నీరు పెట్టకూడదని వారు హృదయపూర్వక విన్నవన చేస్తున్నారు.

## పత్రాల దేవేందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన పిఎంజి యువసేన సభ్యులు.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు పత్రాల దేవేందర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గంలో రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శివంపేట మండల పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మరియు శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు తదితరులు పత్రాల దేవేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 282ను రద్దు చేయాలి.!

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి!!**

**అక్షర విజేత, శివంపేట.**



ప్రస్తుతం ఉన్న రోజుకి 8 గంటల పని విధానాన్ని మారుస్తూ 10 గంటలకు పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. శివ్వంపేట స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ జీవో యాజమాన్యాలు తమ దోపిడినీ మరింత పెంచుకోవడా నికి ఇచ్చిన ఆయుధంగా పేర్కొన్నారు.. ఈ నిర్ణయం వల్ల 100 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి మంగళం పాడినట్లు అయిందన్నారు.. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజు మోడీని,మోడీ విధానాలకు తాము వ్యతిరేకమని చెప్తూనే మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లలో పేర్కొన్న అంశాలను చాప కింద నీరులా ఇక్కడ అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు.. మరోవైపు ఈ జీవోలో రోజుకు నాలుగు గంటల తర్వాత ఇచ్చే రెస్టు టైమును గంట నుండి అరగంటకు తగ్గించడం, లంచ్ బ్రేక్ ను 4 గంటలకు బదులుగా 6 గంటలకు పెంచడం దుర్మార్గమన్నారు.. కార్మిక వ్యతిరేకమైన ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.. కార్మిక హక్కుల్ని హరించే నాలుగు లేబర్ రద్దు చేయాలని ఈనెల 9న జరిగే జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏ. మహేందర్ రెడ్డి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు.



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేట్. తొలి ఏకాదశి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని రుక్మిణి ముట్టలేశ్వర స్వామి మందిరంలో ఆదివారం ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో ఉదయం నుండి మహిళలు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక జలాభిషేకాలు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు. హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో మహిళలు భక్తులు ఆలయ కమిటీ బాధ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ల

## గెలాక్సీ కేఫ్ ను ప్రారంభించిన ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు

**అక్షర విజేత ఖమ్మం:ః-**

సారథి నగర్ ప్రాంతంలోని స్థానిక ఎంబీ గార్డెన్ పరిసర ప్రాంతంలో స్వయం ఉపాధి లో బాగంగా అంబటి నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన 'గెలాక్సీ కేఫ్'ను 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియ జేశారు. వారు ప్రారంభోత్సవ అనంతరం మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో నూతనంగా యువతను ఆకర్షిస్తూ స్వయం ఉపాధిగా ఇటువంటి అనేక కేఫ్ లు ప్రారంభించడం జరుగుతుందని. సాయంత్రం విరామ సమయంలో కొంత రిలాక్స్ దిశగా టి, కాఫీ, గ్రీన్ టీ లతో సేదతీరుతూ మిత్రులతో సంభాషణ వేదికలుగా ఈ కేఫ్ లు ఉండడం శుభప్రదమని తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారీలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, వేల్పుల శ్రీను, బండ వెంకటేష్, చింటూ నిరంజన్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరులో షర్బత్ పంపిణీ





**అక్షర విజేత పటాన్చెరు**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం.. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళు తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాచారికి వైద్య పండిత"బిరుదు ప్రధానం

### పారంపర్య వైద్య లో ఘనత సాధించిన ఖమ్మం వాసి రామడుగు వీరభద్రాచారి.







**అక్షర విజేత ఖమ్మం:ః-**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది.తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రధమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు,జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారువైద్య రామడుగు వీరభద్రాచారి గత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, జాతీయస్థాయిలోను అనేక పురస్కారాలను అందుకున్న విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో

ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు,

తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,ఏపి,తెలంగాణా, కేరళ,కర్ణాటక,తమిళనాడు ఛత్తీస్ ఘడ్,జార?ండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు,వైద్య




పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎలకుర్తి జెడ్పి పాఠశాల నుండి బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన నలుగురు విద్యార్థులు

**ఎంపికైన విద్యార్థులనుఅభినందించిన హెచ్ఎం**

**పాఠశాల హెచ్ఎం అమరెందర్ రెడ్డి-అధ్యాపక బృందానికి స్థానికుల ప్రశంసలు**




**అక్షరవిజేత,పాపన్నపేట**



బాసర ట్రిపుల్ ఐటి ఇంజనీరింగ్ ఆరేళ్ళ ఇంటిగ్రేటెడ్ బిటేక్ విద్యాభ్యాసనకు ఎలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి జాహ్నవి, బి సంగీత, కె దివ్య, బి సునీత లు ఎంపికయ్యారు. బాసర రాజీవ్ గాంధీ ట్రిపుల్ ఐటి యూనివర్సిటీ 2025-26 సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా విడుదలచేయగా, ఎలకుర్తి జెడ్పి పాఠశాల విద్యార్థులు నలుగురు ఎంపికై ప్రభంజనం సృష్టించారు. ఎలకుర్తి పాఠశాల నుండి ట్రిపుల్ ఐటి బిటేక్ ఇంజనీరింగ్ విద్యకు జాహ్నవి,సంగీత,దివ్య,సునీత లు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరెందర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, సంతోషం వ్యక్తం చేశారు.ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎం అమరెందర్ రెడ్డి, సంబంధిత సబ్జెక్టు టీచర్స్, అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నాణ్యమైనవిద్యను బోధించడం వల్లనే గ్రామీణ పాఠశాల నుండి నలుగురు ఎంపిక కావడం హర్షించదగ్గ విశయమన్నారు.మెదక్ జిల్లాలో 78 విద్యార్థులు ట్రిపుల్ ఐటికి ఎంపికైతే ఎలకుర్తి పాఠశాల నుండి నలుగురు ఎంపికకావడం సంతోషాదాయకమని పాఠశాల హెచ్ఎం, అధ్యాపక బృందాన్ని స్థానికులు అభినందించారు.

## జిల్కర్ విజయానంద్‌కు ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**



జేసీఐ అలుమ్ని క్లబ్ ద్వారా అందించిన ఉత్తమ సేవలకు గానూ నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కర్ విజయానంద్ కు ఉత్తమ వైస్ చైర్మన్ అవార్డు దక్కింది. విశాఖపట్నంలోని కాకతీయ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అలుమ్ని క్లబ్స్ సౌత్ కార్నివాల్ లో2 తెలుగు రాష్ట్రాలతో పాటు 14 రాష్ట్రాలకు చెందిన 18 క్లబ్బులు పాల్గొన్నాయి. తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలతో కూడిన జెసిఐ అలుమ్ని క్లబ్ ఇండియా 12వ జోన్ కు వైస్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న విజయానంద్ కు ఉత్తమ జోన్ వైస్ చైర్మన్ గా జేసీఐ ఇండియా అలుమ్ని క్లబ్ నేషనల్ చైర్మన్ అంజలి బాత్ర గుప్తా, నేషనల్ వైస్ చైర్మన్ జై కుమార్ అవార్డు అందజేశారు.కార్యక్రమం లో నేషనల్ వైస్ చైర్మన్ మనోజ్ టక్కర్, నేషనల్ కోఆర్డినేటర్ జి. వి. ఎన్.రాజు, జోన్ వైస్ చైర్మన్ లు నవీన్ , మహేష్ , శ్రీనివాస్ , జోన్ అధికారులు వినయ్, చైతన్య, సంతోష్ పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వతంత్రానికి ముందు స్వతంత్రానికి తర్వాత దేశం కోసం పనిచేశారని తెలిపారు. వారు స్వదేశీ అభిమానంతో మాతృభాషలో ఎంఏ పూర్తి చేశారని అన్నారు. అతి పిన్న వయసులో విశ్వవిద్యాలయ వైస్

ఛాన్స్ లర్ గా చేశారని అన్నారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బెంగాలీ ప్రభుత్వంలో మంత్రిగా,స్వాతంత్రం తర్వాత నెహ్రూ ప్రభుత్వంలో పారిశ్రామిక మంత్రిగా చేశారని అన్నారు, పారిశ్రామిక మంత్రిగా ఉన్నప్పుడు అనేకమైన పారిశ్రామిక సంస్కరణలు చేశారని అన్నారు. దేశ విభజన కాలంలోని హిందూ వ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ కాశ్మీర్లో ప్రవేశపెట్టిన 370 ఆర్టికల్ వంటి అనేక విధానాలతో విభేదించి వారు మంత్రివర్గం నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తదుపరి జనసంఘ స్థాపన కాశ్మీర్లో 370 ఆర్టికల్ వ్యతిరేక ఉద్యమం ఉధృతంగా చేపట్టారని అన్నారు. ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ దో విధాన్ నహి చలేగా నహి చలేగా అంటూ దేశాన్ని ఒక ఆలోచన వైపు సమాయత్తం చేశారని ఈ సందర్భంగా అన్నారు. నేటి భారతీయ జనతా పార్టీకి మూల మైనట్టి జన సంఘ పార్టీ స్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ స్వతంత్రానికి ముందు స్వతంత్రం తర్వాత దేశానికి ఏనలేని సేవలందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మహా నాయకుడిని మనం ఎల్లవేళలా గుర్తు చేసుకుని స్మరించుకోవాలని వారు చూపిన దారిలో



నడవాలని దేశ సేవలో యువత నడిచి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మామిడి హరీష్ ,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,మండల నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్,చదువాల రవి,లంకోజు చంద్రం, బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, కూనబోయిన బాలరాజు, క్రియాశీల సభ్యులు పీని కాశి అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలు నాటి ఘన నివాళులర్పించిన దార కళ్యాణి



**అక్షర విజేత బెల్లంపల్లి**

భారతీయ జనతా జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో స్థానిక టేకుల బస్తి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల దిలు వేసి నివాళులర్పించి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నాయకుడు ఆయన 1951 లో భారతీయ జనసంగ్ పార్టీని స్థాపించాడు. కలకత్తా విశ్వవిద్యాలయంలో చదివి అతిచిన్న వయసులోనే న్యాయవాదిగా పనిచేశారు. సమగ్రత ఏకీకరణ కోసం ముఖ్యంగా జమ్మూకాశ్మీర్ విషయంలో తన జీవితాన్ని అంకితం చేశారు. అలాగే ఆర్టికల్ 370 ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. అలాగే 104 బూత్ అధ్యక్షులు పుల్లే ప్రశాంత్ అల్లకాటి మహేష్ వారి బూత్ లో నరేంద్ర మోడీ సుపరిపాలన 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక పోచమ్మ దేవాలయం వద్ద 11 మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కునిరాజుల అరవింద్ తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్ సీనియర్ నాయకులు జిదుల రాములు వేల్పుల రాజయ్య గంపల చంద్రమౌళి పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్ బాసబోయిన యుగేందర్ పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ చింతకింది లావణ్య కార్యకర్తలు మరియు బస్తీ వాస్తవ్యులు నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యల సుడిగుండంలో నాగారం మున్సిపాలిటీ

**అక్షర విజేత,కీసర నాగారం:**



మేడ్చల్ జిల్లా కీసర మండలం నగరం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం మెయిన్ రోడ్ లో గల ఫుట్ పాతు ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. రోడ్డు పక్కన మురికి నీరు పాదాచార్లు నడవలేని పరిస్థితిలో ఉన్నాయి. అంతేకాకుండా పాదాచార్లను ఇవ్వడానికి దారి లేకుండా ఫుట్పాతులు తీసివేయడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని నాగారం మున్సిపాలిటీ కమిషనర్ కు అనేక దఫాలుగా నాగారం జేఏసీ అనేకసార్లు విన్నవించుకోవడం జరిగింది అయినా కూడా ఇలాంటి పనులు జరగకపోవడంతో ప్రజలు చాలా విసుగు చెందుతున్నారు. కావున ఇప్పటికైనా నాగారం మెయిన్ రోడ్ పై పాతులు మరియు రోడ్డు పక్కన మురికినీరు వీటిని తొందరగా పరిష్కారం చేయాలని ప్రజలు జేఏసీ సభ్యులు కమిషనర్లు కోరడం జరుగుతుంది అంతేకాకుండా నగరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న గాని మున్సిపాలిటీ అధికారులు చోద్యం చూస్తున్నారు. కావున వీటన్నిటిని త్వరగా పరిష్కరించాలని జేఏసీ సభ్యులు ప్రజలు విన్నవించుకోవడం జరుగుతుంది.

## అశ్వారావుపేట మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే



**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం మండల కేంద్రంలో విస్తృత పర్యటన నిర్వహించారు ప్రభుత్వ అనుమతులు పొందిన ఎకోపార్క్ నిర్మాణానికి మండల నాయకులతో కలసి స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో చోటుచేసుకునే సీజనల్ వ్యాధులకు సంబంధించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అక్కడి వైద్యులచే అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. తర్వాత కెమిలాయిడ్స్ గెస్ట్హౌస్ లో లయన్స్ క్లబ్ 40వ వార్షికోత్సవ వేడుకలు మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు అభినందనలు తెలుపుతూ సమాజంలో సేవా కార్యక్రమాలకు. ప్రజాప్రతినిధుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సూరపనేని పణి. మిండా హరిబాబు. అల్లాడి రామారావు. నార్లపాటి రాములు. తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సిపిఐ మద్దతు

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**




ఈనెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన సమ్మెకు సిపిఐ జిల్లా పార్టీ మద్దతు తెలియజేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మభిక్షం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి 8 గంటల పని విధానాన్ని ఎత్తివేసి కార్మికుల సమ్మె హక్కును కాల రాసే విధానాలను వ్యతిరేకించాలన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చటం సరికాదని అన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సూర్యాపేట జిల్లా పార్టీ సభ్యులు, అన్ని ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి యువజన సంఘ నాయకులు కలిసి రావాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఏ ఐ వై ఎఫ్ పట్టణ అధ్యక్షులు బూర సైదులు పాల్గొన్నారు.

## సోదరామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మీటింగ్..!

**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

పరకాల ఎమ్మెల్యే రేవూరి ఆదేశానుసారం ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదరామకృష్ణ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి 20వ, 6వ వార్డుల మీటింగ్ నిర్వహించారు. 20వ వార్డు మెరుగు శ్రీనివాస్ అధ్యక్షతన, 6 వ వార్డు పబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన మీటింగ్ నిర్వహించారు అని ఆయన అన్నారు. ఈనెల 4 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం సభ లో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆజ్ఞానుసారం.. ప్రతి ఆదివారం మీటింగ్ నిర్వహించాలని ఆదేశానుసారం ఈ ఆదివారం ఈ మీటింగ్ ని నిర్వహించామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వార్డుల్లోని అందర్నీ కలుపుకొని పోయి వార్డు సమస్యలు తీర్చుకోవాలని, అలాగే సామాజిక న్యాయాన్ని జనంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు భాగస్వాములై కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, వార్డు సమన్వయ కమిటీ సభ్యులు పబ్బ శ్రీనివాస్, పల్లె బోయిన నరేష్, సాదు రఘువీరు, బొచ్చు శ్రీను, బొచ్చు సాల్మన్, సునీల్ పాల్గొన్నారు.



## పత్రాల దేవేందర్ గౌడ్ ను పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అభినందనలు.!!



**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు పత్రాల దేవేందర్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గంలో రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభినందించారు .శివంపేట మండల పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మరియు శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు తదితరులు పత్రాల దేవేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జులై 9న చలో వరంగల్

**టీవీఏసి జెఏసి సిద్దిపేట జిల్లా చైర్మన్ గుంటుపల్లి సధాకర్**




**అక్షర విజేత గజ్వేల్:**

టీవీఏసి జెఏసి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 14వ తేదీ నుండి వరంగల్ లో జరుగు నిరవధిక సమ్మె పోస్టర్ను టీవీఏసి జెఏసి సిద్దిపేట జిల్లా చైర్మన్ గుంటుపల్లి సధాకర్ ఆవిష్కరించారు. అనంతరం గుంటుపల్లి సధాకర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి వరంగల్ లో జరుగు నిరవధిక సమ్మె జయప్రదానికై ఈనెల 9వ తేదీన వరంగల్లో భారీ సభ నిర్వహించబోతున్నట్లు గతంలో టీ టఫ్ గా వరంగల్లో భారీ నల్ల చొక్కల ప్రదర్శన సభ నిర్వ హించడం వల్ల కాంట్రాక్ట్ కార్మికుల నుండి డిపార్ట్మెంట్లో ఆర్టిజన్లుగా నామకరణం జరిగింది. మళ్లీ అదే ఈనెల 9వ తేదీన వరంగల్ లో మనం నిర్వహించే భారీ సభతో 10వ తేదీన జరిగే లేబర్ కమిషనర్ చర్చలలో మన సమస్య పరిష్కారమే దిశగా మనం కదలాలి కాబట్టి కార్మికులంతా ఈ నెల 9వ తేదీన చలో వరంగల్ కు అధిక సంఖ్యలో పాల్గొని మన సమస్య ను పరిష్కరించుకుందాం. యూనియన్లకు అతీతంగా కదిలి డిపార్ట్మెంట్లో ఉన్న రెగ్యులర్ పోస్టులోకి విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలని ఆత్మగౌరవాన్ని మన కన్వర్షన్ సాధిం చుకుం దాం ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దూలం యాదగిరి గౌడ్,నాయకులు బండ్ల శ్రీనివాస్,ఆంజనేయులు, ఆశం ,మధు సతీష్ పాల్గొన్నారు.

## శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

**ఆలయ అభివృద్ధికి నగదు అందజేత**



**అక్షర విజేత, గణపురం:**



గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా అర్చనలు అలంకరణ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం ఆషాడ మాస శుక్ల తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించడం జరిగింది. గణపురం వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీ ఆదిమూల సావిత్రి. వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదిమూల దేవేందర్ మురళీధర్ యుగేందర్ టీచర్ లు రామాలయ అభివృద్ధి కొరకు 10.016 రూపాయలను ఆలయ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాఆదిమూలమురళీధర్ మాట్లాడుతూ మా కుటుంబం సభ్యుల తరఫునుండి శ్రీరామ భక్తులకు తొలి ఏకాదశి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ మన ఊరి రామాలయం అభివృద్ధిలో నేను పాలుపంచుకోవడం నాకెంతో అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్,మూల శ్రీనివాస్ గౌడ్, బడికే స్వామి,మాదాసు అర్జున్,బూర రాజగోపాల్, మాదాసు మొగిలి, ఉయ్యాల బిక్షపతి, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య,భక్తులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతులు సతీష్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# ప్రజాపంపిణీ లో వేలిముద్ర ప్రామాణీకరణ యంత్రాల ఆధునీకరణ

**ఇక రేషన్ లబ్ధిదారుడి వేలిముద్ర నమోదు ప్రక్రియ వేగవంతం...సులభతరం!**

అక్షరవిజేత మామడ:



రేషన్ లబ్ధిదారులకు చౌకధరల దుకాణాల డీలర్లకు పారదర్శకంగా ఉండేలా ప్రజాపంపిణీ లో గతం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పోస్ వేలిముద్ర ప్రామాణీకరణ యంత్రాలలో ప్రతినెల రేషన్ లబ్ధిదారులు తమ వేలిముద్ర ప్రామాణీకరణ చేసి సరుకులు పొందుతున్నారు. సదరు కార్డుదారుడు బయోమెట్రిక్ యంత్రం లో తమ చేతి వేలిని స్కానర్ పై ఉంచిన తరవాత వేలిముద్ర నమోదు చేసే క్రమం లో కొన్ని సార్లు చిన్నపాటి సమస్యలు ,అవాంతరాలు ఏర్పడి కొంత సమయం నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేది. తద్వారా రేషన్ డీలర్ మరియు కార్డు లబ్ధిదారులు ఒకింత ఒత్తిడి అసహనం వ్యక్తపరిచేవారు. ఇప్పుడు మునుపటి సమస్యలకు పరిష్కారం కలిగేలా రాష్ట్ర వ్యాప్తం గా ఇప్పుడున్న ఈ పోస్ యంత్రాలలో మునుపటి వేలిముద్ర స్కానర్ ల స్థానం లో నూతన స్కానర్ లను అమర్చే ప్రక్రియ ఈ పోస్ టెక్నీషియన్ల ద్వారా ప్రారంభించారు. జిల్లాల్లో 412 దుకాణాల్లో మార్చడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటికీ సుమారు ముప్పైకి పైగా దుకాణాలాలో విజయవంతం గా మార్చడం జరిగిందని పౌరాసరఫరాల అధికారులు వెల్లడించారు.

# కక్కిరేణి వెంకటేశ్వర్లు దశదినకర్మలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ కక్కిరేణి శ్రీనివాస్ తండ్రి కక్కిరేణి వెంకటేశ్వర్లు దశదినకర్మ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు మా శెట్టి అనంతరాములు, మాజీ ప్రధాన కార్యదర్శి గరినే శ్రీధర్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, ఉపాధ్యక్షులు గోపారపు రాజు, బచ్చు పురుషోత్తం, రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, మిరియాల శివకుమార్, చల్లా లక్ష్మయ్య, కర్నాటి కృష్ణ, మంచాల శ్రీనివాస్, మహంకాళి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన.. భట్టి విక్రమార్క



అక్షర విజేత ఎర్రుపాలెం:

పేదవాళ్ల సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలకమైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మంజూరు చేయటం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం మధిర పివిఆర్ కళ్యాణమండపంలో బోనకల్,మధిర, ఎర్రుపాలెం మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రలో పేదలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నేర్వేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని స్పష్టం చేశారు.మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన ఇంద్రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు నరసింహారావు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు ఆయా గ్రామాల లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తొలి విడుదల రానీ వారు నిరాశ చెందవద్దని అందరికీ అంచెలంచెలుగా అందే అవకాశం ఉన్నట్లు వివరిస్తూ ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చి తీరుతుందని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు,ఆయా గ్రామాల క్లస్టర్ ఇన్చార్జిలు, కాంగ్రెస్ నాయకులు,వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ

**శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

అక్షర విజేత యాదాద్రి

యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నూతనంగా అధ్యక్షుడిగా మంగ సత్యనారాయణ నియామకం అయ్యారు. నియామక పత్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి మంగ సత్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంగ సత్యనారాయణకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు వారి వేంట యాదగిరిగుట్ట మండలం అన్ని గ్రామాశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# మద్యంమత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై నెలరోజులుగా స్పెషల్ డ్రైవ్

- గడిచిన నెలరోజుల్లో 1509 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, రూ.5 లక్షల 41 వేల జరిమానా.
- 15 మంది మద్యంబాబులకు జైలు శిక్ష అమలు.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం, నేరం.

.. కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తూ జిల్లా కేంద్రం సహా అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ ద్వారా 1509 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగినది జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపినారు. ఇందులో 15 మందికి జైలు శిక్షల పడగా మొత్తం కేసుల్లో రూ.5 లక్షల 41 వేలు కోర్టుల నందు జరిమానా కట్టించడం జరిగినది. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న వారిపై సూర్యాపేట డివిజన్ పరిధిలో 957 కేసులు, కోదాడ డివిజన్ పరిధిలో 552 కేసులు నమోదు చేయబడ్డాయి. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం, నేరం అందుకు జైలు శిక్షలు, జరిమానాలు తప్పవు అని ఎస్పి హెచ్చరించారు. వానదారులు మద్యం తాగి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగా కాని, పరోక్షంగా కాని రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నరు, మద్యంతాగి వాహనం నడిపినవారు సైతం మృత్యువాత పడుతున్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. ఇది దృష్టిలో ఉంచి జిల్లా వ్యాప్తంగా మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినది. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్కైవ్ తనీఖీలు పటిష్టంగా నిర్వహిస్తున్నాం. డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జ్కెలు శిక్షలు, జరిమానా విధించడం జరుగుతుందని. ఎస్పీ సూచనలు చేస్తూ కుటుంబాలను దృష్టిలో వుంచుకొని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు, అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని, ఇకన్కెన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనదారులు తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పి తెలిపినారు తెలిపారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

**ఘనంగా జియో బిపి పెట్రోలియం ఫౌండేషన్ డే వేడుకలు**





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ దురాజ్ పల్లి సమీపంలోని జియో బిపి పెట్రోల్ బంక్ లో ఆపరేటర్ ధరావత్ నిఖిల్ ఆధ్వర్యంలో జరిగిన జియో బిపి పెట్రోలియం ఐదవ ఫౌండేషన్ డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు క్వాలిటీ, క్వాంటిటీతో కూడిన పెట్రోల్, డీజిల్ ను అందించాలన్నారు. అనంతరం ధరావత్ నిఖిల్ మాట్లాడుతూ జియో బిపి పెట్రోలియం కంపెనీ యాక్టివ్ టెక్నాలజీ వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల వాహనాల ఇంజన్ రక్షణతో పాటు మెరుగైన మైలేజ్ లభిస్తుందన్నారు. అంతకు ముందు సిబ్బందితో కలిసి బంక్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ కరీం, కంపెనీ ఏరియా మేనేజర్ సాయి సుధీర్, ధరావత్ రమేష్, విజయ, అఖిల్, మంగ్తా నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

- -కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాల్సిందే
- -భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల స్రవంతిలో భాగస్వామ్యులం అవుదాం
- -ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ నేతలు బత్తినేని హనుమంతరావు, పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ ల పిలుపు




అక్షర విజేత ఖమ్మం:

భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వామ్యలం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను,ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం (ఎస్ డబ్ల్యు ఎఫ్ కార్యాలయం)లో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యు ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు. భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు,సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు.దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు.తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికవర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,బేతంపూడి బుచ్చిబాబు,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళ రోశయ్య,బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముదిరాజ్ సంఘం నాయకులు

**ఉట్కూరు భాస్కర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలం పరిధిలోని గుడేబల్లూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆర్ వెంకటేష్ ముదిరాజ్ అరెస్ట్ చేయడాన్ని ఖండించిన ముదిరాజ్ సంఘం నాయకలు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉట్కూరు భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్ వెంకటేష్ ముదిరాజ్ భూమిని కబ్జా చేసిన వారిని వదిలేసి భూమి బాధితుడిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఒక మాజీ డిఐజి అసైన్మెంట్ భూమి నీ కబ్జాలు చేస్తూ పోతుంటే మాజీ డిఐజి కు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని ఆర్ వెంకటేష్ నక్సలైట్ లాగా క్రిమినల్ లాగా అరెస్ట్ చేయడం ఏమిటి అని నిలదీశారు. ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తిప్పి తిప్పి సాయంత్రం దాకా దాచిపెట్టడం దీని వెనకాల మాజీ డి ఐ జి హస్తముంది అని అన్నారు. పోలీసులు ఎవరికోసం పనిచేస్తున్నారు అని ప్రజల కోసమా లేక మాజీ డిఐజి కోసం అని అన్నారు. ప్రజలను అరెస్టు చేస్తే ఇక్కడ జనాలు భయపడతారని ఇలాంటి అరెస్టులకు భయపడేది లేదని ఎన్నిసార్లు అరెస్ట్ చేసినా భూమిని వదిలేయడం లేదని ఆర్ వెంకటేష్ కుటుంబానికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని నది పరివాహక ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతం వారి ఎక్కువగా ఉన్నారని నాలా భూములు మరియు నక్షలో ఉన్న దారిలను కూడా కబ్జాలు చేశారని వాటిపై కలెక్టర్ దృష్టికి తీసుకొని పోతామని ఇంకా మున్ముందు ఏమి చేయాలో త్వరలో తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు గ్రామసలు తదితరులు పాల్గొన్నారు

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# కాషాయ భగవద్వజమే"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గురువు

అక్షరవిజేత, రాయికల్:



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్వయంసేవకుల సంఘటిత శక్తి ద్వారా హైందవ ధర్మం నిలబడుతుందని శ్రీ గురుపూజోత్సవ కార్యక్రమంలో వక్తలు ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ గురు పూజోత్సవ కార్యక్రమాలలో భాగంగా రాయికల్ పట్టణం మరియు మండలంలోని రామాజీపేట భూపతిపూర్ మహితాపూర్ గ్రామాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖలలో 'గురుపూజోత్సవ' కార్యక్రమాలు నిర్వహించింది. రాయికల్ శాఖలో కరీనగర్ విభాగ్ సహ కార్యవాహ రంగస్వామి, మహితాపూర్ శాఖలో జగిత్యాల జిల్లా సహకార్యవహ సాయిమధుకర్, రామాజీపేట శాఖలో జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ వేములరాంరెడ్డి, చర్ల కొండాపూర్,మూటపెల్లి శాఖలలో వేల్పులస్వామి లు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకుడు అయిన చత్రపతి శివాజీ మహారాజు తను జయించిన కోటలను (రాజ్యాలన్నీటిని) శివాజీ గురువైన సమర్థ రామదాసు పాదాల దగ్గర 'గురుదక్షిణ' గా సమర్పిస్తాడని చరిత్ర తెలిపిందని, యుగయుగాల సనాతన హిందూ ధర్మంలో అనాదిగా గురువులకు శిష్యులు తన్,మన్,ధన్ రూపంలో సమర్పణ చేశారని. ఈ విశ్వంలో గురువుకు విశిష్ట మహోన్నత స్థానాన్ని సనాతన హిందూధర్మం ఇచ్చిందని,అందుకే "కాషాయ భగవద్వజాన్ని" రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 'గురువుగా' స్వీకరించిందన్నారు. శాఖలో ప్రతి స్వయంసేవక్ సమర్పణ భావం కలిగి ఉంటారని తెలియజేశారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలపడమే ఆర్.ఎస్.ఎస్. ధ్యేయం, నిత్యశాఖలో జాతీయ భావాలు కలిగించి విశిష్ట వ్యక్తులను రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ స్వయంసేవకులుగా తీర్చిదిద్దుతుంది.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి శత సంవత్సరాలు అవుతుందని, శతజయంతి ఉత్సవాల సందర్భంగా 'పంచపరివర్తన' కార్యక్రమాలలో భారతదేశంలో హిందూకులాలను రాజకీయాలకుఅతీతంగా హిందూసమాజ సంఘటితము,సామాజిక సమరసత,పర్యావరణపరిరక్షణ, సనాతన ధర్మాన్నిఆచరిస్తూ ఆచరింపచేయుట ఆర్.ఎస్.ఎస్ సంకల్పమన్నారు.మన భారతదేశంలో అంతర్గత దేశ ద్రోహులవల్ల పెనుప్రమాదం ఉందని తెలియజేశారు. సమాజాన్ని జాగృతతో ఉంచవలసిన బాధ్యత స్వయంసేవకులదే అన్నారు. ఈ కార్యక్రమంలోతురుగరాజరెడ్డి, బొమ్మకంటిరాంగోపాల్ జూపల్లి తిరుపతిరావు,జె.వేణురావు బోడుగం(మోటకాడి) మోహన్ రెడ్డి,జితేందర్ రెడ్డి, తోపారరవీందర్, గన్నవరం గంగాధర్, వీరభత్తినిశంకర్ లక్ష్మీనారాయణ, గాజంగిఅశోక్, పందిరిలక్ష్మీనరసయ్య,కుర్ర శ్రీనివాస్,శివ,జక్కులచంద్రశేఖర్, సంకోజిమహేష్ బాబు,కుర్ర శ్రీనివాస్,ముత్యంరెడ్డి,దేవుని నారాయణ,చింతరాజేష్, కోల శంకర్, స్వయంసేవకులు, తదితరులు పాల్గొన్నారు

# చిత్రియాల సత్తమ్మ మృతి బాధాకరం

అక్షరవిజేత, దేవరకొండ



చందంపేట మండలానికి చెందిన చిత్రియాల సత్తమ్మ మృతి బాధాకరం టీయూడబ్ల్యూజే 143 మీడియా ప్రెసిడెంట్ వాంకునావత్ సుభాష్ నాయక్ అన్నారు. శనివారం చందం పేట మండలంలోని ఆంధ్రజ్యోతి చందంపేట రిపోర్టర్ చిత్రియాల శంకర్ గౌడ్ తల్లి జూన్ 25వ తేదీన బుధవారం స్వర్గస్థులైనారు. పెద్దకర్మ స్వగ్రామంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి ప్రకటించారు ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ చేకూర్చాలని భగవంతుని కోరుకుంటున్ ఆ భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చందంపేట మండలం టియుడబ్ల్యూజే 143 రిపోర్టర్లు ఈనాడు చెన్నా నాయక్ .నమస్తే తెలంగాణ శీను నాయక్. సాక్షి రిపోర్టర్ చెన్నకేశవులు. వివిధ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



అక్షరవిజేత,దేవరకొండ

చింతపల్లిమండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో హాజరై, మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో గాంధీజీ అగ్రగణ్యుడు అని అన్నారు.మహాత్మా గాంధీ భారత సమాజానికి ఒక వరం అని అన్నారు గాంధీజీ ఆదర్శాలు విలువలు మొత్తం ప్రపంచానికి కొత్త దిశానిర్దేశం చేశాయి అని ప్రపంచ యుద్ధాల కాలంలో ప్రపంచం అనేక రకాల ద్వేషం వైషమ్యాలతో బాధపడుతున్న సమయంలో ఆయన అహింస మార్గాన్ని చూపించారు అని అన్నారు సత్యం అహింసతో గాంధీజీ చేసిన ప్రయోగం ఆయనకు గొప్ప మానవ హోదాను ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు అనంతరం దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలందరికి తొలి ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 9న జరుగు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

## - గొడ్డలి నర్సయ్య టియుసిఐ జిల్లా అధ్యక్షులు



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

కార్మికుల హక్కుల కొరకు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం కొరకై ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర కమిటీ ముద్రించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, నెలకు కనీస పెన్షన్ 9000 రూ. ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ విభాగాలు ప్రైవేటీకరణను ఆపాలని, 2022 విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించాలని, అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని, 2020 నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ఉచిత విద్యా హక్కు ఉచిత ఆరోగ్య హక్కులను అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర సి - 2o 50 శాతం రేట్లు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని, ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు, చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకున్నది అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ గోగుల జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వల్దాసు జానయ్య, ప్రగతిశీల ఇంటి పనివారల సంఘం నాయకులు పజ్జూరి రేణుక, మోహన్,ప్రవీణ్, ఐతరాజు పద్మ, అనసూయ,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# టీపొడి తో విష్ణుమూర్తి చిత్రం వేసిన రామకోటి రామరాజు

## తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపిన రామకోటి సంస్థ

అక్షర విజేత గజ్వేల్::




తొలి ఏకాదశి పండుగను పుష్కరించుకొని విష్ణుమూర్తి చిత్రాని టీపొడిని ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రాన్ని రూపొందించి ఆదివారం రోజు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి పూజలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకడలిలో శేషాపాన్పు పై శ్రీమన్నారాయణుడు యోగనిద్రలో జారుకునే ఆషాడ తొలి శుద్ధ ఏకాదశినే తొలి ఏకాదశి లేదా శయనైక ఏకాదశి అంటామన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్స్ టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులకు కేటాయించాలి

## -ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం తీర్మానం.

అక్షర విజేత ఖమ్మం:



ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశం టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది .టిఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో దాదాపు 3500 పైగా సభ్యులు ఉన్నారని సగం మందికే ప్లాట్స్ వచ్చాయని రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ నాలుగు బ్లాక్ లు టీఎన్జీవోస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులకు కేటాయించాలని సమావేశం తీర్మానించింది.మధ్య తరగతి ఉద్యోగస్తులు టీఎన్జీవో లో అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరడం జరిగింది.ప్రభుత్వం టీజీఇజెఎసి నాయకత్వానికి హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని, 57 డిమాండ్లు అమలు చేయడంలో తమ చిత్తశుద్ధిని చాటాలని పిఆర్సి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది.ప్రభుత్వం ఇదే సాచివేత ధోరణితో వ్యవహరిస్తే వాయిదా వేసిన ఉద్యమ కార్యాచరణను తిరిగి పునః ప్రారంభిస్తామని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కమిటీ లో ఖమ్మం జిల్లా నాయకులు గంగవరపు బాలకృష్ణ ,జైపాల్ విజయ్ కుమార్ లకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కమిటీకి జిల్లా కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది.రాష్ట్ర కమిటీ లో బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ జైపాల్ లను జిల్లా కార్యవర్గం సత్కరించి అభినందనలు తెలియజేసింది.అలాగే ఉద్యోగ పదోన్నతి పొందిన పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు నాగరాజు వారిద్దరిని సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గంగవరపు బాలకృష్ణ, జెడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు ,బదావత్ కరణ్ సింగ్,

ఎస్.లలిత కుమారి, సహాయ కార్యదర్శిలు తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీ టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, . రహీమ్ ఖాన్, వాసాల శ్రీను, బి.నాగలక్ష్మి, మహిళా విభాగం చైర్ పర్సన్ జి.మృదుల, కన్వీనర్ బి.వీ. సుబ్బమ్మ ఖమ్మం నగర అధ్యక్ష ,కార్యదర్శులు`ెజ్జంకి ప్రభాకరా చారి, ఆంజనేయులు, వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు విజయ్, పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష, కార్యదర్శులు వీరన్న, శ్రీనివాసరావు మధిర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస రావు, రజనీకాంత్ , రూరల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు, లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్, రవి కుమార్హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్ష ,కార్యదర్శులు కోట రుక్మరావు, నెల్లూరి నాగేశ్వరరావు , యూనిట్ కార్యవర్గ సభ్యు లు శ్రావణి,శంకర్ ,రవి, ఫాజిల్, వి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో మైనర్ బాలుడు కొడవలితో దాడి

## కాయలతో ఆసుపత్రి పాలైన వ్యక్తి

అక్షర విజేత, తాండూరు



తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంంలో కలకలం రేపింది.బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మారేప్ప వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి ఇంటి సమీపంలో ఉండే మైనర్ బాలుడు, అయితే మహేష్ గత కొంత కాలంగా మద్యం, మత్తు పదర్థాలకు బానిసగా మారినట్లు పుకార్లు ఉన్నాయి. మహేష్ చేస్తున్న చేష్టలపై కొన్నిసార్లు మందలించినట్లు బాధితుడు మారేప్ప తెలిపాడు. శనివారం గ్రామంలో జరిగే పీర్లపండగ వద్ద కూడా మారెప్ప, మైనర్ బాలుడి మధ్య వివాదం జరిగింది.ఇదే విషయంపై ఆదివారం మధ్యాహ్నం సమయంలో మరోసారి వాగ్వివాదం జరగడంతో మనసులో కక్ష్య పెంచుకున్న మైనర్ బాలుడు ఇంట్లో ఉన్న కొడవలి తీసుకవచ్చి మారెప్ప మెడ భాగంలో దాడి చేశాడు. తప్పించుకునే క్రమంలో తలపై కూడా గాయాలయ్యాయి. వెంటనే మైనర్ బాలుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గాయాలపాలైన మారెప్పను చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ జరిపి మైనర్ బాలున్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తాండూరు డీఎస్పీ కార్యాలయానికి తీసుకవచ్చి కోర్టులో రిమాండు చేయనున్నట్లు తెలిసింది.

# గాంధీ నగర్‌లో ఘనంగా బీరన్న బోనాలు

అక్షర విజేత, గణపురం:



గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గాంధీనగర్ గ్రామంలోని గొల్ల కురుమల ఆరాధ్య దైవం భీరన్నకు బోనాలు మేకపోతులతో, డప్పు సప్పులతో , ప్రత్యేకమైన వేషధారణతో ఊరేగింపుగా ఘనంగా మొక్కలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై గొల్ల కురుమల ఆరాధ్య దైవం అయినటువంటి బీరన్నకు తొలి ఏకాదశి సందర్భంగా బోనాలతో ఊరేగింపు లతో మొక్కులు సమర్పించడం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల అందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదినవేడుకలు

అక్షరవిజేత, రాయికల్:



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అని రాయికల్ మండల నాయకులు అన్నారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా రాయికల్ లోని స్థానిక హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే పేరున అర్చనలు, ప్రత్యేకపూజలు చేయించి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ఆయురారోగ్యాలతో మరింత ప్రజాసేవ చేయాలని శ్రీ ఆంజనేయ స్వామిని నాయకులు కోరుకున్నారు. అనంతరం స్థానిక గాంధీ చౌక్ లో నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పురపాలక సంఘంమాజీ చైర్మన్ మోర హనుమాన్లు, కొండపల్లి రవీందర్రావు,ఏనుగు మల్లారెడ్డి, గన్నె రాజిరెడ్డి బెజ్జంకి మోహన్ రవీందర్ రెడ్డి, సుదర్శన్,రాజేశం చంద్రశేఖర్ శ్రీనివాస్ గౌడ్, వేణు తిరుపతి గౌడ్,మహేందర్బా బు, మరిపెల్లి శ్రీనివాస్,గండ్రరమాదేవి అచ్యుతరావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.